ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. HVJ 37

★★★ Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

నంపుటి 18 సంచిక 57 | విజయవాడ, ఆగస్టు 27 1977 శనివారం | 6 పేజీలు 30 పైసలు

విత్తనములు అన్నిచోట్ల లభించును.
మేలైన విత్తనములు కొన్నిచోట్ల మాత్రమే లభించును.
వరలక్ష్మి : హెచ్-4
యస్. సి. యు-5 (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ విభాగము వారిచే 1977 లో నర్టిఫై చేయబడినది.)
సరసమైన ధరలకు మేలైన ప్రతి విత్తనముల కొరకు
సంప్రదించండి :
స్టాండర్డు సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్
ఫోను :- 23585 ఆర్.టి.సి.క్వార్టర్సు ప్రక్కన. గ్రామ్స్:సుబీజ్
15-1-50, దుంపళగరిరోడ్ - గుంటూరు - 522 001.

పాలిమిక్స్ కుంభకోణం కేసు :

నిందితుడుగా తొలిసారి కోర్టుకు హాజరై త్రొక్కిసలాటలో చిక్కుకొన్న సంజయ్‌గాంధి

న్యూఢిల్లీ, ఆగస్టు 26— పాలిమిక్స్ కుంభకోణం కేసులో స్పెషల్ జడ్జి శ్రీ టి. ఎస్. వాత్రా కోర్టుకు కేసు రిజిస్టరైన తర్వాత తొలిసారిగా హాజరైన నిందితుడు సంజయ్‌గాంధి కోర్టు వెలుపల చేరిన జనసమూహం త్రొక్కిసలాటలో చిక్కుకున్నప్పుడు ఆయనపై దాడావుచేయి చేసుకొన్నంత పని అయినది.

కోర్టు వెలుపల, లోపల వందలాది మంది ప్రజలు గుమిగూడారు. కోర్టు గదికి అభిముఖంగా ఉన్నట్టు జడ్జి వ్యాఖ్యానించారు.

ఏమ సెంట్రకు అక్షరాలాది రూపాయలు అక్రమ లాభం చేకూర్చుకోవడానికి పాలిమిక్స్ అనే మంచినీటిలోకి రసాయన పదార్థాన్ని ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌ను విపరీతమైన ధరలకు విక్రయించడం వైకై మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కమిషనర్ టి. ఆర్. తాంతా, టెక్నాలజీ ఇన్స్టిట్యూట్ ప్రొఫెసర్ ఆర్. పి. సింగ్‌లతో కలసి కుట్ర పన్నినట్టు మారుతీ టెక్నికల్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన సంజయ్ గాంధిపై కేసు పెట్టడం జరిగింది. తాంతా అప్రూవర్‌గా మారడం జరిగింది.

ఈ కేసులో ఢిల్లీ హైకోర్టు నుంచి యాంటిసిపేటరీ బెయిల్ ముందుగానే పొందిన సంజయ్ గాంధి ఐదువేల రూపాయలకు సొంత పూచీకత్తు, మరొక అయిదు వేలకు శ్రీ సురేంద్ర మోహతా హ్యామీటీపై బెయిల్‌ను శ్రీ వాత్రా నేడు మంజూరు చేశారు.

కోర్టులోవున్న 40 నిముషాలసేపు స్థిమితంగా వున్నట్టు కనిపించనీకాక, సంజయ్ గాంధి కొన్ని సార్లు మందహాసం చేశారు. వచ్చేనెల 29 వ తేదీనాటి వాయిదాకు స్వయంగా హాజరుకావడం నుంచి ఆయన మినహాయింపు పొందారు.

అంతకుముందు, కేసులో మరో నిందితుడైన ఆర్. పి. సింగ్ కోపం కోర్టు వేచి వున్నది.

ఆయన, ఆయన తరపు న్యాయవాది న్యాయమూర్తి కావడంతో ఆయనపై బెయిల్ జారీ వారంట్ల జారీకి ఉత్తర్వు చేయడం జరిగింది.

నిందితుడు సాయంత్రం వాలుగులోగా కోర్టుకు రాకపోతే వారంట్ జారీ అవుతుంది.

అయితే కేసు వాయిదాపడిన అయిదు నిమిషాలలోగానే ఆర్. పి. సింగ్ కోర్టుకు వచ్చి, దారిలో తన వాహనం చెడిపోవడం కోర్టుగది వెలుపల గుంపు మధ్య నుంచి దారిచేసుకు రావడంతో సతమతం చేయకోలేకపోయినట్టు సంజాయిషి చెప్పుకోవడం జరిగింది.

నిందితుడు కోర్టుకు హాజరైనట్టు రికార్డు చేసుకొని, వచ్చే వాయిదా లేదీ తెలిపారు.

"కిస్సా కుర్సీకా" కేసులో సంజయ్, శుక్లా దరఖాస్తుల త్రోసివేత

"కిస్సా కుర్సీకా" కేసులో తమకు సమన్లు జారీచేయడాన్ని సవాలుచేస్తూ, సంజయ్ గాంధి, కేంద్ర సమాచార శాఖ మాజీ మంత్రి వి. సి. శుక్లా దాఖలు చేసుకొన్న దరఖాస్తులను ఢిల్లీ హైకోర్టు నేడు త్రోసిపుచ్చింది.

హైకోర్టు జోక్యం చేసుకోవాలన్న దరఖాస్తుదారుల వాదనలో సబబేమీ తనకు కనిపించలేదని జస్టిస్ యోగేశ్వర్ దయాల్ తమ తీర్పులో పేర్కొన్నారు.

ఈ కేసులో కోర్టువిచారణకు ఈనెల 27న స్వయంగా హాజరుకావడంనుంచి మినహాయింపుకోరుతూ సంజయ్‌గాంధి పెట్టుకొన్న మరో దరఖాస్తును కూడా ఆయన త్రోసిపుచ్చారు.

సంజయ్ గాంధి, శుక్లా, మరికొందరు కుట్రపన్ని "కిస్సాకుర్సీకా" చలన చిత్రాన్ని మాయంచేశారన్న అభియోగంపై చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ గత నెల 14న వారికి సమన్లు జారీచేశారు.



అఖిల భారత పంటల పోటీ. ఉద్యాన పండిత్ పోటీలో విజేతలు, వారి కుటుంబాలవారు ఈనెల 25 న రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డిని కలుసుకొన్నప్పటి దృశ్యం

శ్రీలంకలో భారతీయుల భద్రతపై ఆ దేశపు అధికారులతో కేంద్రం చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 26— శ్రీలంకలో నివసిస్తున్న తమిళులకు తగిన భద్రత, రక్షణ కల్పించే విధంగా చూడడానికై కేంద్ర ప్రభుత్వం శ్రీలంకలోని అధికారులతో చర్చలు జరుపుతూ, అక్కడి పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నదని ప్రధాని శ్రీమొరార్జీదేశాయ్ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్‌కు విశదపరచారు.

శ్రీ రామచంద్రన్ పేర పంపిన ఒక పరమానంలో శ్రీ దేశాయ్, "శ్రీలంకలోని కల్లోలిత ప్రాంతాలలో నివసించే తమిళుల భద్రత గురించి తమిళనాడు ప్రజలు తమిళం దోళనలు వ్యక్తంచేయడాన్ని నేను అర్థం చేసుకోగలను" అని అన్నారు.

శ్రీలంకలోని భారత హైకమిషనర్ శ్రీలంక అధికారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతున్నారని, సంఘర్షణకు లోనైన ప్రాంతాలలో ఆయన స్వయంగా పర్యటించారని శ్రీ దేశాయ్ పేర్కొన్నట్టు తెలుస్తున్నది. సాధ్యమైనంత త్వరలో దేశంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడానికి శ్రీలంక ప్రధాని శాయిశ్రీమావో కృషిచేస్తున్నారనికూడా ప్రధాని పేర్కొన్నారు. సాధారణ పరిస్థితులు నెలకొనేలా చేయడంలో కేంద్ర ప్రభుత్వం శ్రీలంక అధికారులకు సహకరించగలదని కూడా ఆయన అన్నారు.

ఈ విషయంలో కేంద్రం శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నట్టు తమిళనాడు ప్రజలకు నచ్చచెప్పవలసిందిగా శ్రీ రామచంద్రన్‌ను ప్రధాని కోరారు. ఈ సమస్య పరిష్కారానికై ఎలాంటి అవకాశాలైన, ఆందోళనకరమైన చర్యలను చేపట్టవద్దని కూడా ఆయన సలహా ఇచ్చారు.

శ్రీలంకలోని భారత హైకమిషనర్ తనకు సాధ్యమైనంతవరకు ఈ విషయంలో కృషి చేస్తుంటాడు, రెండు ప్రభుత్వాల మధ్య సంబంధాలు కలిగి ఉండడంవల్ల ఈ సమస్య పరిష్కారంలో సహకరించడానికై కేంద్రప్రభుత్వం ఎవరినీ శ్రీలంకకు పంపడానికి కేంద్రం ప్రయత్నించడం లేదని తెలుస్తున్నది.

కలవరం అనవసరం : ప్రధాని ప్రకటన

మద్రాసు ఆగస్టు 26— శ్రీలంకలో సంఘటనల వల్ల భారతదేశ ప్రజలు కలవరం చెందవలసిన అవసరం లేదని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు.

పుదాసులోని ప్రపంచ తమిళ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎం జనార్దనం పంపిన ఒక తంతికి సమాధానమిస్తూ ఆయన శ్రీలంక ప్రజలందరూ, ముఖ్యంగా ప్రధాన మంత్రి హుందాగా గుర్తించారని శ్రీ దేశాయ్ అన్నారు.

శ్రీ దేశాయ్ పంపిన తమిళ టెలిగ్రామ్ కాపీలను డాక్టర్ జనార్దనం నేడిక్కడ పత్రికలకు విడుదల చేశారు.

మనం ఇది వరకే ఈ వ్యవహారాన్ని శ్రీలంక ప్రభుత్వం దృష్టికి తెచ్చామనీ, వారికి పున్న సమస్యలను పరిష్కరించడానికి ఎంతో వారు చేస్తున్నారు అని ఆ టెలిగ్రామ్‌లో ప్రధాని వివరించారు.

"శ్రీలంకలో భారతీయులకు రక్షణ కల్పించాలి" శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 26— శ్రీలంకలో పరిణామాల వల్ల కాంగ్రెసు పార్టీ ఆందోళనను వ్యక్తం చేసింది.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఒక ప్రకటన చేస్తూ శ్రీలంకలో నివసించే భారతీయులు, వారి ఆస్తులకు తగినంత రక్షణ కల్పించాలని కోరారు. త్వరలో శ్రీలంకలో సాధారణ పరిస్థితులు నెలకొనగలన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

వియత్నామ్ ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఆగస్టు 26— వియత్నామ్ ప్రధానమంత్రి ఫాన్ వాన్ డాంగ్ ఈ సంవత్సరం చివరలో గాని, వచ్చే సంవత్సరం ప్రారంభంలోగాని భారతదేశం సందర్శించవచ్చునని భావిస్తున్నారు.

శ్రీమతి గాంధీకి తంత్రశాస్త్రాసక్తి?

లక్నో, ఆగస్టు 26 — స్థానిక తంత్ర శాస్త్రవేత్త శ్రీ పి. ఎన్. కపూర్ గతనెల 23 వ తేదీన డాక్టర్ లిఖిత్‌కు రాసినట్టుగా "పోర్జరీ చేసిన రైల్వే పాస్"లో పయనిస్తున్నట్టు ఆరోపణపై గోండా రైల్వే స్టేషన్ వద్ద అరెస్టు చేశారు.

శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకోవడానికి విరాకరించినందుకు తనను అరెస్టు చేశారని భావిస్తున్నట్టు శ్రీ కపూర్ కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ రాజ్ నారాయణ్‌కు పెరిగ్రాం ద్వారా తెలియజేశారు.

తనను నిర్బంధించిన రైల్వే అధికారి శ్రీమతి గాంధిని తప్పుగా అర్థం చేసుకున్నారు శ్రీ కపూర్ శ్రీ రాజ్ నారాయణ్ ప్రతినిధుల గోష్ఠిలో పన్నట్టు తెలిపారు.

"శ్రీమతి గాంధి జులై 8వ తేదీన లక్నోలో ఎక్కడున్నారని, ప్రస్తుత ఢిల్లీకాలో ఏకాంతంలో తనను కలుసుకోగోరుతున్నారని శ్రీ బన్సీలాల్ కపూర్. శ్రీ మతి లక్ష్మీకాంతమ్మ, శ్రీ పాయ్ తనను కలుసుకోలేదు" శ్రీ పి. ఎన్. కపూర్ ప్రకటించారు శ్రీ రాజ్ నారాయణ్ తెలుపుతున్నారు.

ఈ విషయమై రైల్వే మంత్రిని విచారించగా శ్రీ పి. ఎన్ కపూర్‌కు 1976 లో వెయిటింగ్ కండిషన్డ్ రైల్వే పాస్ జారీ అయినదని, 1976 లో దాని పొడిగించడం జరిగిందని అయిన సమాధాన మిచ్చారని శ్రీ రాజ్‌నారాయణ్ పేర్కొన్నారు.

భారరహిత స్థితిపై పరిశోధన

మాస్కో, ఆగస్టు 26— అమెరికాలో సహా పెక్కు దేశాలు చెందిన శాస్త్రజ్ఞులు రూపొందించిన లోపల పరిశోధన కార్యక్రమాన్ని అనుసరించి పెక్కు ప్రయోగాలను సోవియట్ ఉపగ్రహం విజయవంతంగా నిర్వహించినట్టు టాస్ వెల్లడించింది. ఈ ఉపగ్రహం పేరు కాస్మోస్-936 దీన్ని ఇరవై రోజుల క్రితం భూ కక్ష్యలోకి ప్రయోగించారు. అందులో ఎలుకలను, ఈగలను వుంచారు. భార రహిత స్థితి ప్రభావాన్ని గురించి తెలుసుకొనడానికి ఈ ప్రయోగాన్ని నిర్వహించారు.

మంత్రుల ప్రాణం విలువ ఎక్కువా?

జైపూర్, ఆగస్టు 26— అధికార పదవి లభించినంతమాత్రాన ఒక వ్యక్తి ప్రాణానికి విలువ పెరగదని కేంద్ర సరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ విన్నవించారు అన్నారు.

హిందూస్థాన్ పంచాయత్ రాజియ మహాసభను ప్రారంభిస్తూ, కేంద్ర మంత్రి బహిరంగసభలో మాట్లాడే సందర్భాలలో పంత్రికి, రాష్ట్రానికి మధ్య 30 అడుగుల స్థలం వుండాలనే నిబంధన" వున్నదని పేర్కొన్నారు.

అలాగే "నేను దానిని అంగీకరించలేను. అధికారుల రక్షణలో" అని ఆయన అన్నారు.

లోకంతీరు

"ఇదేమో ఆరోగ్యకర మైన చిత్రమనుకుండి, ఇంటర్లో రాశారు. వెళ్ళి చూద్దాం, ఈ మధ్య మీ ఆరోగ్యం కూడా బాగోలేదు కదా!"

కోర్టు ఆజ్ఞ ప్రకారం పోలీసు స్టేషన్‌కు హాజరుకాని సురేంద్రసింగ్

చండీగఢ్, ఆగస్టు 26— హరియానా శాసనసభ్యుడు, మాజీ రక్షణమంత్రి శ్రీ బన్సీలాల్ కుమారుడు అయిన శ్రీ సురేంద్రసింగ్ పంజాబ్-హరియానా హైకోర్టు ఆదేశం మేరకు నిన్న భివాని పోలీసు స్టేషనుకు హాజరు కావలసివుండగా సాయంత్రం వరకు ఆయన జాడ కనరాలేదు.

ఆగస్టు ఒకటవ తేదీన నమోదు చేసిన ఒక కేసు దర్యాప్తు సందర్భంలో ఆయన పోలీసు స్టేషనుకు నిన్న ఉదయం 11గంటలకల్లా హాజరు కావాలని ఆదేశించారు. ఆయనను ఈ కేసు సందర్భంలో ఇదివరకే బెయిల్ మంజూరయింది.

కాగా, తనపై ఆరోపించిన మరి మూడు కేసుల సందర్భంగా తనకు యాంటిసిపేటరీ బెయిలు మంజూరుచేయాలని కోరుతూ శ్రీ సురేంద్రసింగ్ మరొక కొత్త పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ నిన్న హైకోర్టులో విచారణకు వచ్చింది.

పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీ కె. ఎస్. ఠాపర్ చూపిస్తూ, 316 ఎఫ్ ఐ. ఆర్. సందర్భంలో ఇతర నిందితులు విడుదలైన కారణంగా తమ కక్షిదారు విచారణకు హాజరు కావలసిన అవసరం లేదని ఆయనకు మొన్న తెలియజేయడంజరిగిందని, దువాసా ఇంక్వయిరీ కమిషన్ సమావేశం జరిగిన కారణంగా శ్రీ సురేంద్రసింగ్ భివానీలో వుండిపోవలసి వచ్చిందని తెలియజేశారు.

ఈ కేసు సందర్భంలోనే శ్రీ సురేంద్రసింగ్ దర్యాప్తు నిమిత్తం నిన్న భివాని పోలీసుస్టేషన్‌కు హాజరుకావాలని ఆయనను హైకోర్టు ఆదేశాన్ని జారీచేసివుంది. అయితే, ఆయనను దర్యాప్తు జరపవలసిన అవసరంలేదని ఎవరు చెప్పినది నువివితం కాలేదు.

మరి మూడు కేసులలో యాంటిసిపేటరీ బెయిల్

భివాని పోలీసుస్టేషన్‌లో శ్రీ సురేంద్రసింగ్‌పై ఆరోపించిన మరి మూడు కేసుల సందర్భంలో ఆయనకు నిన్న పంజాబ్ హరియానా హైకోర్టు యాంటిసిపేటరీ బెయిల్ మంజూరు చేసింది.

పిటిషనర్ తరపున శ్రీ కె. ఎస్. ఠాపర్, శ్రీ దీపక్ ఠాపర్‌లు వాదిస్తూ, తమ కక్షిదారుపై భివానీలో పెక్కు కేసులు నమోదైనవని, ఏ కేసులో యాంటిసిపేటరీ బెయిల్‌నిస్తే ఆ కేసుకు మాత్రమే అది వర్తిస్తున్నదని తెలియజేశారు.

పిటిషనర్ తండ్రి అయిన శ్రీ బన్సీలాల్‌ను ఒక కేసులో దర్యాప్తుకై హాజరు పరచగా, ఆయన కోర్టుకు వచ్చిన తర్వాత నమోదు చేసిన మరొక కేసు సందర్భంలో ఆయనను అరెస్టు చేయడం జరిగిందని, కేసుల నమోదు లక్ష్యం న్యాయ నిర్వహణ కాకుండా రాజకీయ ప్రత్యర్థులను అవమానపరచడంగా వున్నట్టు ద్యోతకం అవుతున్నదని వారు పేర్కొన్నారు.

శ్రీ సురేంద్ర సింగ్‌పై 17, 18, 19 నెంబర్లు గల ఎఫ్.ఐ.ఆర్‌ల ఆధారంగా మరి మూడు కేసులను బనాయించినట్టుగా తెలియవచ్చిందని వారు వెల్లడించారు.

శ్రీ సురేంద్రసింగ్ 16 వ ఎఫ్. ఐ. ఆర్. సందర్భంగా నిన్న దర్యాప్తు నిమిత్తం హైకోర్టు ఆదేశం ప్రకారం భివాని పోలీసు స్టేషన్‌కు హాజరుకావలసి వుంది. ఈ పిటిషన్ విచారణను ఆగస్టు 29 వ తేదీకి జస్టిస్ శ్రీ డి. ఎస్. తిల్లాన్ వాయిదా వేశారు.

రాష్ట్రంలో పేదలకు రెండు కోట్ల తక్కువ వడ్డీ అప్పులు

స్టేట్ బ్యాంకి చీఫ్ జనరల్ మేనేజర్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 26— వెనుకబడిన ప్రాంతాలలోని పేద ప్రజలకు తక్కువ వడ్డీతో దాదాపు రెండు కోట్ల రూపాయలను ఆంధ్రప్రదేశ్‌లో స్టేట్ బ్యాంకి పంపిణీ చేసింది. మొత్తం అప్పులలో ఈ పిడబ్లు ఋణాలు కనిసం అర శాతం వుండాలని ప్రభుత్వం ఆదేశం ఇచ్చగా, స్టేట్ బ్యాంకి ఒక శాతంమేరకు తక్కువ వడ్డీ అప్పులు ఇచ్చింది.

స్టేట్ బ్యాంకి హైదరాబాదు సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. కె. నాథన్ నేటి ఉదయం ఇక్కడి విలేకరుల సమావేశంలో ఈ విషయం చెప్పారు శ్రీ నాథన్ ఇటీవలనే ఈ పదవిని స్వీకరించారు.

రాష్ట్రంలో తమ బ్యాంకి డిపాజిట్లు 223 కోట్లు కాగా, 162 కోట్లు ఋణాలుగా ఇవ్వడం జరిగిందని, ఇది 73 శాతమని ఆయన తెలిపారు. ప్రాధాన్య రంగాలకు మొత్తం ఋణాలలో 51 శాతం అందజేసినట్టు ఆయన చెప్పారు.

రాష్ట్రంలో తమ బ్యాంకి బ్రాంచీలగురించి వివరిస్తూ, మొత్తం 443 ఆఫీసులలోను 186 గ్రామీణప్రాంతాలలోను, 172 పట్టణ శివారు ప్రాంతాలలోను వున్నాయని ఆయన చెప్పారు కొత్తగా డిసెంబరువాటికి మరి 25 బ్రాంచీలు ప్రారంభించనున్నట్టు కూడా ఆయన తెలిపారు.

వెనుకబడిన తెలంగాణ జిల్లాలైన మహబూబ్‌నగర్, మెదక్, వరంగల్ జిల్లాలలో లీడ్ బ్యాంకీగా తమ బ్యాంకి రెండు కోట్లు ఋణం అందజేసిందని, మరి 2.84 కోట్లు నంపకానికి సంకల్పించామని శ్రీ నాథన్ చెప్పారు.

జంటనగరాలలోని రెండు మురికి వాడల వివాసులకు ఇళ్ళ నిమిత్తం 42 లక్షలు అప్పుగా ఇచ్చినట్టు, వెల్లడించారు. రాయలసీమ ప్రాంతాలలోని వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనకు త్వరలోనే ఏడు కోట్లు ఇవ్వనున్నట్టుకూడా ఆయన వెలడించారు.

కృష్ణాజిల్లా నివదుచైన శ్రీ నాథన్ వివరిస్తూ ఈ జిల్లాలో 42 బ్రాంచీల ద్వారా 11 కోట్లకు పైగా ఋణాలు ఇచ్చామని చెప్పారు. జిల్లాలో మూడు వ్యవసాయ ప్రాంచీలు పనిచేస్తున్నాయని, మరి మూడు త్వరలోనే ప్రారంభిందనున్నామని ఆయన తెలిపారు.

లఘు పరిశ్రమల విషయం ప్రస్తావించి, ఒక్క విజయవాడ పట్టణంలోనే 1080 పరిశ్రమలకు ఋణాలు ఇచ్చామని, ఆదోనిలో రెండు కోట్లు ఇవ్వడం జరిగిందని శ్రీ నాథన్ చెప్పారు వ్యవసాయానికి సరాలు 394 లక్షలు ఇవ్వడం జరిగింది

కృష్ణాజిల్లాలో మత్స్య పరిశ్రమ అభివృద్ధి పథకాలకు, గోబర్ గ్యాస్ ప్లాంట్స్‌కు కూడా తమ బ్యాంకి ఋణాలు ఇవ్వనున్నట్టు ఆయన చెప్పారు ఎన్నికచేసిన నాలుగైదు గ్రామాలలో సమగ్రాభివృద్ధి కార్యక్రమం చేపట్టనున్నట్టు కూడా ఆయన చెప్పారు

హరిజనుల భూములు ఆక్రమించినందుకు ఎనిమిదిమంది అరెస్టు

బుర్రంపేట్, ఆగస్టు 26— హరిజనులకు కేటాయించిన భూములను బలవంతంగా ఆక్రమించుకొన్నారన్న నేరారోపణపై షికార్‌పూర్ పోలీసు సర్కిల్‌లోని చిట్టిపాడు గ్రామంలో ఇంతవరకు ఎనిమిది మందిని అరెస్టు చేశారు

'జర్నలిస్టులు ఉన్నత ప్రమాణాలనుఆచరించాలి'

—ముఖ్యమంత్రి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26— జర్నలిస్టులు ఉన్నత ప్రమాణాలను ఆచరణలో పెట్టాలని అఖిలభారత వర్కింగ్ జర్నలిస్టుల 18 వ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు పేర్కొన్నారు.

చాకిబాడు పత్రికల సంఖ్య అనల్పంగానే వున్నాయంటూ, మొత్తంమీద పత్రికల ప్రమాణం మంచి స్థాయిలో వున్నట్టు ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో పేర్కొన్నారు. పత్రికల స్వాతంత్ర్యాన్ని అమలు పర్చడంలో పరిస్థితులు మెరుగుపర్చడానికి ప్రభుత్వం సహకరిస్తుందని ఆయన హామీ యిచ్చారు. ఇంకా ఉన్నత ప్రమాణాలకు చేరుకోవలసిందిగా శ్రీ వెంగళరావు జర్నలిస్టులకు సలహా ఇచ్చారు.

సమావేశాలకు తొలుత రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి స్వాగతం పలుకుతూ, రెండవ ప్రెస్ కమిషన్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదన్నారు. ఆత్యయికపరిస్థితిలో పత్రికా లోకం ఎదుర్కొన్న స్థితిని ఆయన స్ఫురణకు తెచ్చి, అదొక పీడకలగా ఎప్పటికీ మరచిపోలేనన్నారు. నేడు మారుతున్న పరిస్థితుల దృష్ట్యా పత్రికలు కొత్త పాత్ర నిర్వహించాలన్నారు.

ఆత్యయిక స్థితిలో జర్నలిస్టులు ఎందుకు ధైర్యంగా నిలబడలేదు?

సమావేశంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న కేంద్రపరిశ్రమలమంత్రి శ్రీ ఫెర్నాండెజ్ ప్రసంగిస్తూ, ఆత్యయిక స్థితిలో వర్కింగ్ జర్నలిస్టులు, ధైర్యంగా ఎందుకు నిలబడలేదు? వారికి పోరాడేశక్తిలేదా? అని ప్రశ్నించారు.

కనీసం ఈనాటికైనా కేవలం వేతనాల బోనస్‌ల కోసమేకాకు ఎదురవలకు. సత్యానికి నిలబడతామని జర్నలిస్టులు రుజువు చేయాలని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు.

పత్రికాస్వేచ్ఛపై పొరాడినవారికి ఆయన లాంటి ఎన్నివారో లభిస్తారు. ప్రాతకంటే మాటకే విలువ వున్నదని కోట్లాది మూగ ప్రజలు భారతదేశంలో ఋజువు చేశారన్నారు

సమావేశంలో అధ్యక్షత వహించిన శ్రీ టి ఆర్ రామస్వామి తమ ఉద్బోధన్యాసంలో, ఆత్యయిక సితిలో వర్కింగ్ జర్నలిస్టుల పై పల్యాన్ని అంగీకరించారు.

కుంటుపడిన పత్రికలను వర్కింగ్ జర్నలిస్టులకు అప్పగించాలని, పత్రికా స్వేచ్ఛను వారెంతవరకు అమలుపర్చగలరో తద్వారా చూడవచ్చునని అన్నారు.

కర్ణాటక వాణిజ్య వాణిజ్య మండలి పేమాఖ్య మాజీ అధ్యక్షుడు శ్రీ సి జి రామారావు హృద్రోగంవల్ల మరణించినట్టు బెంగుళూరు వార్త.

రాష్ట్ర జనతా పార్టీ కొత్త కమిటీ

వచ్చే నెల 5వ తేదీన ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26— రాష్ట్ర జనతాపార్టీ మూడవ కార్యనిర్వాహకవర్గాన్ని వచ్చేనెల 5వ తేదీన ప్రకటిస్తారు.

కేంద్ర మంత్రి శ్రీ ఫెర్నాండెజ్ నేటి మధ్యాహ్నం ఈ విషయం ఇక్కడి ప్రకటించారు.

పార్టీ అధిష్ఠానవర్గం తరపున ఇద్దరు పరిశీలకులలో ఒకరుగా రాష్ట్ర వార్తి నాయకత్వ సమస్యపై పార్టీ వర్గాల అభిప్రాయాలు ఆయన సేకరించారు.

రెండు రోజుల క్రితం తమ నివేదిక సమర్పించినట్టు ఆయన పేర్కొన్నారు.

ఫెర్నాండెజ్‌తో కొన్ని గంటలపాటు రాష్ట్రకాంగ్రెస్ నాయకులరహస్యచర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26— కొంతమంది ప్రముఖ కాంగ్రెసు నాయకులు నేడు కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌ను కలుసుకుని చర్చలు జరిపినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ చర్చలు అతి రహస్యంగా జరిగాయి రాష్ట్ర కాంగ్రెసు నాయకులలో శ్రీ ఫెర్నాండెజ్ జరిపిన సమావేశం చివరి ఎరుసు అల రహస్యంగా వుంచబడింది.

శ్రీ ఫెర్నాండెజ్ నేడు విమానంలో హైదరాబాద్‌కు వచ్చిన తరువాత కొన్ని గంటలవరకు ఆయన ఎక్కడవున్నదీ, ఎమి చేస్తున్నదీ ఎవరికీ తెలియదు.

విమానాశ్రయం నుంచి ఆయన ఒక ప్రయివేటు కారులో బయలుదేరి వెళ్ళారు. ఆయన వెంట రక్షక భటులు ఎవరూ లేరు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన రక్షక ఏర్పాట్లను ఆయన స్వీకరించలేదు.

శ్రీమతి గాంధి తిరిగి అధికారంలోకి వస్తారా ?

నేటి మధ్యాహ్నం విలేకరులు శ్రీ ఫెర్నాండెజ్‌ను కలుసుకుని "శ్రీమతి ఇందిరా గాంధి తిరిగి రాజకీయాధికారంలోకి రాగలరా?" అని అడిగారు.

ఆయన వెంటనే "ఆకెలెన్ కెన్నెడీ అమెరికా అధ్యక్షురాలు కావడానికి ఎంత అవకాశం వుందో దానికి అంతే అవకాశం వుంది" అని సమాధానం చెప్పారు.



కృతజ్ఞతలు

ఈ నెల 25వ తేదీన జరిగిన కాలేజి ఎన్నికలలో చైర్మన్‌గా నన్ను గెలిపించిన నా తోటి సోదర విద్యార్థులకు నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

ఇట్లు

కె. రఘునాథరావు (Final B.A.)
చైర్మన్.
లయోలా కాలేజి, విజయవాడ-8.

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

శ్రీలంకలో అల్లర్లు

శ్రీలంకలో సింహళీయులకు, తమిళులకు మధ్య విభేదాలు కొత్తవి కాదు. కాని, ఇప్పుడు సంభవించినంతటి తీవ్రస్థాయిలో ఘర్షణలు ఇటీవలి కాలంలో ఎన్నడు జరగలేదనే చెప్పవచ్చు.

సుమారు రెండు వారాల క్రిందట జాఫ్నా నగరంలో పోలీసులకు, పౌరులకు మధ్య జరిగిన చిన్న సంఘర్షణను పురస్కరించుకొని అల్లర్లు ప్రారంభమైనాయి. తమిళులు అధిక సంఖ్యాకులుగా వున్న ఉత్తర రాష్ట్రంలో ప్రారంభమైన ఈ అల్లర్లు మొత్తం ద్వీపానికి వ్యాపించాయి. ఈ అల్లర్లలో ఇప్పటికి సుమారు 150 మంది చరకు మృతులైనట్టు, వందలాదిగా గాయపడినట్టు వార్తలు సూచిస్తున్నాయి. తమిళులు అల్ప సంఖ్యాకులు కనుక వారు విపరీతంగా నష్టపడ్డారు. వారి ఆస్తులను లూటీ చేయడం, గృహాలను తగులబెట్టడం భారీ ఎత్తున జరిగింది.

అల్లర్లను అణచివేయడానికి శ్రీలంక ప్రభుత్వం కఠిన చర్యలను గైకొనక పోలేదు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీసులకు సహాయపడడానికి సైన్యాన్ని, నౌకా, విమాన దళాలను కూడా పిలిపించారు. మొత్తం దేశంలో రెండుసార్లు కర్ఫ్యూ విధించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో వున్నప్పటికి ఉద్రిక్తత ఇంకా కొనసాగుతూనే వున్నది.

శ్రీలంక మొత్తం జనాభా 140 లక్షలు కాగా, వారిలో తమిళుల సంఖ్య 28 లక్షలు. తిరిగి వీరిలో సగం మందికి మాత్రమే శ్రీలంకపౌరసత్వం వున్నది. ఉభయజాతుల వారిమధ్య తొలినుంచి వున్న విభేదాలను రాజకీయ వర్గాలవారు తమ స్వార్థ ప్రయోజనాలకోసం పెంచి పెద్దవి చేశారు. ఇప్పటి అల్లరులకుకూడా రాజకీయశక్తులే కారణమని ఆరోపణలు వినవస్తున్నాయి. ఇటీవలి ఎన్నికలలో శ్రీమతి సిరిమావో బండారనాయకేకు చెందిన శ్రీలంక ఫ్రీడమ్ పార్టీ ఓడిపోయి శ్రీ జయవర్ధనే నాయకత్వాన యునైటెడ్ నేషనల్ పార్టీ అధికారానికి వచ్చింది. తమ ఓటమివల్ల కలిగిన పరాభవంతో ఆగ్రహించిన శ్రీలంక ఫ్రీడమ్ పార్టీ కొత్త ప్రభుత్వాన్ని చిక్కులపాలు చేయడానికిగాను ప్రస్తుతపు అల్లర్లను ప్రోత్సహించినట్టు అటు ప్రభుత్వ పక్షం, ఇటు తమిళ నాయకులు కూడా ఆరోపిస్తున్నారు.

శ్రీలంకలో జరుగుతున్న సంఘటనలు దాని ఆంతరంగిక వ్యవహారమైనప్పటికి ఒక ఇరుగుపొరుగు దేశంగానే కాక, అక్కడి తమిళులపట్ల కొంతవరకు బాధ్యత గల దేశంగా ఇండియా ఆంబోశన వ్యక్తం చేయకుండా వుండడం అసంభవం. భారత ప్రభుత్వం పనుపున శ్రీలంకలోని భారత రాయబారి తమిళ శరణార్థుల శిబిరాలను సందర్శించి వారికి ధైర్య వచనాలను చెప్పి అనునయించారు. తమిళులపై జరిగిన దౌర్జన్యకాండ పట్ల తన విభ్రాంతిని తెలుపుతూ తమిళనాడు అసెంబ్లీ ఒక తీర్మానం చేసింది. ప్రతిపక్షమైన డి. ఎం. కె. పార్టీ మద్రాసులో పెద్దఎత్తున ఊరేగింపు, హర్తాళ్ జరిపించింది.

ఎవరేమి చేసినప్పటికి శ్రీలంకలో వైషమ్యాలను ఉపశమింపజేయడానికే ప్రయత్నించాలిగాని, ఈ సమయంలో వాటిని రెచ్చగొట్టడానికి ప్రయత్నించరాదు. ఈ సమస్యలో శ్రీలంకలోని రెండు భాషా వర్గాల మధ్య సామరస్యమే కాక, రెండు ఇరుగు పొరుగు దేశాలమధ్య స్నేహసంబంధాలు కూడా ఇమిడి వున్న విషయాన్ని విస్మరించరాదు.

ఇప్పటి అల్లర్లు రాజకీయశక్తుల ప్రోద్బలంవల్ల జరిగినా, మరి ఏ విధంగా జరిగినా శ్రీలంక ప్రభుత్వం వాటిని కఠినంగా అణచివేయవలసి వున్నదనడంలో సందేహం లేదు. అయితే, ఈ సందర్భంలో మరొక విషయాన్ని కూడా గుర్తుపెట్టుకొనడం అవసరం. శ్రీలంకలోని తమిళులు తమను అధిక సంఖ్యాకులు అణచివేస్తున్నారని తమను రెండవ తరగతి పౌరులుగా పరిగణిస్తున్నారని, తరచుగా ఉద్రేకభరితమైన ప్రసంగాలు చేయడమే కాదు, తాము అధిక సంఖ్యాకులుగా వున్న తూర్పు, ఉత్తర రాష్ట్రాలలో తమకు ప్రత్యేక రాజ్యం ఏర్పాటు చేయాలని కూడా కొంత కాలంగా ప్రకటనలు చేస్తున్నారు. ఇది ఇండియాలో కొన్ని సంవత్సరాలక్రిందట డి.ఎం.కె. లేవదీసిన ద్రవిడస్తాన్ నినాదం వంటిదే. తమిళులకు ప్రత్యేక రాజ్యమివ్వాలన్న కోర్కెను శ్రీలంకలో ఏ ప్రభుత్వం అంగీకరించబోదని వేరే చెప్పనక్కరలేదు. తమిళ నాయకులు చెబుతున్నట్టు ప్రస్తుతపు అల్లర్లకు ఈ కోర్కె కారణం కాకపోవచ్చుగాని, ఉభయ వర్గాల మధ్య సామరస్య సాధనకు ఈ కోర్కె అడ్డుగా నిలుస్తున్న పక్షంలో దాన్ని తమిళులు ఉపసంహరించుకొనక తప్పదు.

రాష్ట్రగవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26 — రాష్ట్ర గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జీ సెప్టెంబరు అయిదవ తేదీన ఢిల్లీ నుంచి బయలుదేరి న్యూఢిల్లీ వెడతారు. సుత్రతో ముఖర్జీ స్కాలర్‌షిప్ కమిటీ కార్యవర్గ సమావేశంలో ఆమె పాల్గొంటారు.

సెప్టెంబరు ఏడవ తేదీ సాయంత్రం కాన్పూరులోని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్సు క్లబ్‌లో జరిగే సభకు హాజరౌతారు. మరుసటి రోజు సందర్శించి న్యూఢిల్లీ తిరిగి వస్తారు.

సెప్టెంబరు తొమ్మిదవ తేదీన ఢిల్లీ నుంచి బొంబాయి బయలుదేరి వెడతారు. అక్కడ లయన్స్‌క్లబ్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. సెప్టెంబరు 10వ తేదీ సాయంత్రం హైదరాబాద్ తిరిగి వస్తారు.

విశాఖ సాహితి గోష్ఠులలో పాల్గొన్న రచయితలు డాక్టర్ సి. ఆనందారామం, డాక్టర్ నాయని కృష్ణకుమారి, శ్రీయుతులు వేగుంట మోహనప్రసాద్, నగ్నముని, కె. రామమోహనరాయ్, వాకాటి పాండురంగారావు, శివారెడ్డి, డాక్టర్ పోరంకి దక్షిణామూర్తి

విశాఖలో సాహిత్య సంక్రాంతి మహాసభలు

అర్థయాంత్రం వచ్చి రచనను ప్రచారంలోకి తీసుకురావడానికి బాగా సాయపడితే, దిన, వార, మాసపత్రికలు యథోచితమైన సాహిత్యోల్బణానికి తోడ్పడినాయని ఎవరో ఒక విసురు విసిరారు. "ముఖే ముఖే సరస్వతి" అయినప్పుడు సాహిత్యోత్పత్తి తప్పదు. సాహిత్యోల్బణం కూడా తప్పదు. దాన్నను సరించి, రచనలు చేసేవాళ్ళు ఇంతో అంతో మేధావి వర్గానికి చెందినవాళ్ళు అవుతారు. కనక ఆలోచనా వైవిధ్యమున్ను తప్పదు.

ఈ రకం ఆలోచనా వైవిధ్యంతో కుతకుతమనే రచనా రంగంలో పరస్పర అవగాహనకి రచయితల మహాసభలు దోహదం చేస్తాయని లోగడ 1920 లో (కాకినాడ) విశాఖపట్నంలోను, 1952 లో విజయనగరంలోను, 1958లో అలంపురంలోను జరిగిన రాష్ట్రస్థాయి రచయితల మహాసభలు రుజువు చేశాయి. రాష్ట్ర స్థాయి రచయితల మహాసభలుగా ప్రకటించుకోకపోయినప్పటికి, ఇటీవల (ఆగస్టు 13, 14, 15 తేదీలలో) విశాఖపట్నం సాంబమూర్తి కళామందిరంలో "విశాఖ సాహితి" వారు ఏర్పాటు చేసిన "సాహితీ మహోత్సవ సభలు" ఈ విధమైన పరస్పర అవగాహనకిదారితీసే తీరవని చెప్పాలి. సుమారు ఆరేళ్ళ కిందట స్థాపించిన "విశాఖ సాహితి"లో ప్రస్తుతం 70 మంది వరకు సభ్యులు వున్నారు. రాష్ట్ర ప్రభుత్వమో, సాహిత్య అకాడమీనో తప్ప నిర్వహించలేనంత భారీఎత్తున ఇలాంటి రచయితల మహాసభలు నిర్వహించడానికి తలపెట్టడం గొప్ప విషయమని చెప్పవచ్చు.

ముందే నిర్ణయించిన కొన్ని వస్తువులపై గోష్ఠి కార్యక్రమాలతో ఈ సాహితీ మహోత్సవాలు రూపొందాయి.

ఈ గోష్ఠి కార్యక్రమాలలో పాల్గొనడానికి ఆయా రంగాలలో విస్తృతులైనవారిని, బహుమతులను ఖ్యాతిని గడించిన వారిని "విశాఖ సాహితి" ఆహ్వానించింది. ఎన్నిక చేసిన గోష్ఠి కార్యక్రమాలనే కాక, ఒక రోజు "విశాఖ సాహితి" సభ్యులకు, ఆహూతులకు విడివిడిగా కవి సమ్మేళనాలను ఏర్పాటు చేశారు. సాహిత్య విమర్శ, కల్పనేతర సాహిత్యం, బాలసాహిత్యం మొదలైన కొన్ని సాహిత్య ప్రక్రియలు ఈ సమావేశాల్లో చర్చకు రాలేదు. ఇది చెప్పుకోదగిన లోటుగానే పరిగణించవచ్చు. అయితే భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు మూడుదినాల్లాగా ఈ సాహితీ సమావేశాల్లో ఉద్దేశించిన కార్యక్రమాలలోనే పంచభక్ష్య పరమాన్నాలు మూడురోజులు రోజుకు ఎనిమిది గంటల లెక్కన సాగి అటు నిర్వాహకులకీ ఇటు ప్రేక్షకులకు (శ్రోతలకు) అవ్యటికే అలసట వచ్చినందువల్ల ఈ ప్రక్రియల మీద గోష్ఠులుపెట్టక పోవడమే మేలైందని పలువురికి అనిపించింది.

ఈ గోష్ఠులలో పాల్గొన్నవారు, ఆయా సభా కార్యక్రమాలకు అధ్యక్షత, సంచాలకత్వం వహించినవారు, సభలను లాంఛనప్రాయంగా ప్రారంభించినవారు తెలుగు సాహితీవనంలో పదురకాల సువాసనలను వెదజల్లినవారు: సాహిత్య అకాడమీ అధ్యక్షులు గౌరవాస్పదులు. రామాయణ కవితా—కథాలహరి గోష్ఠిలో ఈ మహాకార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించవలసిన వారు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి. వారు కారణాంతరాల వల్ల రాలేకపోగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖామాత్యులు శ్రీ బాట్టం శ్రీరామమూర్తి కార్యక్రమానికి హాజరై కారణాంతరాల వల్లనే అనతి కాలంలో సభను వీడి వెళ్ళవలసిన అవసరం ఏర్పడింది. ఆ తరవాత ఆంధ్రయూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎం. ఆర్. అప్పారావుగారు సదాధ్యక్షత వహించిన్నీ కార్యక్రమధారాన్ని సగంలో బి. కె. రావుగారికి ఒప్పగించి వెళ్ళారు.

నిర్వాహకత్వంలో ఈ ఒడిదుడుకులెలా వున్నా, కవిత్వానికి, కథా రచనకు ముందు తరాల వారికి తరగని గనిగా కల్పవృక్షంగా నిలచిన రామాయణంలోని వైశిష్ట్యాన్ని గూర్చి శ్రీ మదునాపంతుల సత్యనారాయణ, డాక్టర్ చల్లా రాధాకృష్ణశర్మ, శ్రీ రాంభట్ల లక్ష్మీనారాయణశాస్త్రి, శ్రీ దివాకర్ల రామమూర్తి, శ్రీ మానాప్రగడ శేషశాయి అత్యంత విశిష్టంగా వివరంగా ఆలోచనాత్మకంగా చెప్పగా, ప్రొఫెసర్ ఎస్వీ జోగారావు ఆనాటి కార్యక్రమాన్ని సమీకరించారు.

తెలుగు నవల

ఆ మధ్యాహ్నం "ఆంధ్రజ్యోతి" సంపాదకులు శ్రీ నండూరి రామమోహనరావు అధ్యక్షతన జరిగిన తెలుగు నవలలపై గోష్ఠి కార్యక్రమంతో సాహిత్య సభలకు అవసరమైన వేడిమి, ఊపూ వచ్చాయి. శ్రీమతి స్థానాపం రుక్మిణమ్మ ఈ సభను ప్రారంభించగా డాక్టర్ శ్రీపురం సి. ఆనందారామం తాము నవలా రచనలో పొందిన అనుభూతులను రమ్యంగా వివరించారు. అంతర్జాతీయంగా జనాళి ప్రచారంలో వున్న "నవల" అనే సాహిత్య ప్రక్రియకు తెలుగు రచయితల, రచయిత్రుల కృషి, సమర్పణ లెంతెంత అనే విషయానికి దగ్గరగా వచ్చి మాట్లాడినవారు డాక్టర్ శ్రీమతి నాయని కృష్ణకుమారి, కుమారి చాగంటి తులసి. "నవల" అనేది ముఖ్యంగా రచయిత్రుల చేతిలో ఎక్కువ సాధన పొందడంవల్ల, ఆయా రచయిత్రులకు ఆ సాహిత్య ప్రక్రియపై కార్యతా విశేషం కన్న తమ ఆలోచనా—అనుభవాల వరిధి కారణంగా నవలా రచన సాంకేతికంగా రావలసినంత వృద్ధిలోకి రాలేదని డాక్టర్ కృష్ణకుమారి కొంచెం ఇన్వాల్వ్‌మెంట్‌తో మొహమాటంగా నున్న కుమారి తులసి మరీ నిర్మొహమాటంగా, నిష్కర్షగానున్ను చెప్పారు.

శ్రీమతి కావిలిపాటి విజయలక్ష్మి, శ్రీ బలివాడ కాంతారావు, శ్రీ నవీన్ ప్రసంగించిన అనంతరం ఈ కార్యక్రమ సంచాలకులు శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం తెలుగు నవల ఇంకా భావల్లోకి అనువదించబడక పోవడంవల్ల బలంగా లేదని అనుకుంటున్నామే కాని, నిజానికి నవలా ప్రక్రియలో తెలుగువారి కృషి, సమర్పణ ఆశాజనకంగానే వున్నాయని తేల్చారు. శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మ ప్రసంగ వ్యాసాన్ని సదాముఖంగా చదవడానికి మాత్రం వీలయింది.

నవ్య కవిత

రెండోనాడు ఉదయం నవ్య కవితా రీతులపై జరిగిన గోష్ఠి అత్యంత సమగ్రమైనదీ, ఈ సభల్లోకెల్లా మకుటాయమానమైనదీ అని చెప్పుకోవచ్చును. ప్రాచ్య పాశ్చాత్య వాఙ్మయాలలో సనాతన అదునాతన భేదం లేకుండా, కల్పనేతర, వేదాంత, తత్త్వశాస్త్రాలలో సహా అధ్యయనంచేసి ఇటు నిరంతర విద్యార్థిగా, అటు పండితులుగా నాహిత్యానందాన్ని గ్రోలుతున్న బి కె రావు గారు ఈ సభలకు అధ్యక్షులు; సమకాలీన సాహిత్యంలో మిక్కిలి దాధ్యతాయుతమైన విమర్శకులుగా ఉత్తమ కథా, నవలా రచయితగా, కవిగా నిలిచిన శ్రీ ఆర్.ఎస్. సుదర్శనం ఈ సభకు సంచాలకులు. నవ్య కవిత చూపిన కల్లోల మార్గాలలో ఇజాల మధ్య ఘర్షణలు సరిగిన శక్తిమంతులయిన కవులు శ్రీ చేగుంట మోహనప్రసాద్, శ్రీ నగ్నముని, శ్రీ కె. శివారెడ్డి కాక ధార్యతగల మరోవిమర్శకుడు శ్రీ రామమోహనరాయ్ ఈ సభలో వక్తలు. వారందరు చక్కగా మాట్లాడారు. అందే ఈ వ్యాసం వ్రాసుకోడం అనవసరం. వారు మాట్లాడినదంతా కాకపోయినా సారాంశం వ్రాసినా దానికి ఈ పేపరంతా చాలదు. అయితే, కవిత్వానికి సంబంధించినంత వరకు నవ్యత, ఆధునికత అనే పదాలను నిర్వచిస్తూ 1. కష్టసాధ్యమైన విషయాలను గూర్చి వ్రాయడం, 2. సంప్రదాయపు సంకెళ్ళను విడగొట్టుకొని నూత్న మార్గాలలోపయనించడం, 3. ప్రయత్న పూర్వకమైన అస్పష్టతకి తలపడడం ఆధునిక కవితలక్షణాలని బి.కె రావు గారు చెప్పారు. (2) పూర్వకవులకి లేనిది ఆధునిక కవులకివున్నది నామాజిక స్పృహ అని; ఏ రాజకీయ సిద్ధాంతానికో కట్టుబడి వుండేకన్న కవి కవిత్వానికి కట్టుబడి వుండడం ముఖ్యమని శ్రీ రామమోహనరాయ్ చెప్పారు. (3) అనర్థమైన ప్రజాకవిత్వానికి ప్రజలు కండిషన్ కాలేదని నిర్వచించడం; చెప్పుకోబడుతూ వుండడ మెలాగు? సైకలాజికల్ రియలిజం గురించి శ్రీ చేగుంట మోహనప్రసాద్ ఎంత పెన్సిమాట్లాడారు! కవిత్వంవల్ల, కవులవల్ల ప్రజలు, ప్రభుత్వం అవలంబిస్తున్న ధోరణిని శ్రీ కె శివారెడ్డి సవాలుచేస్తే అది ఎంత ఘాటుగా వినిపడిందో చెప్పకుండా ఎలా వుంటుంది!

తెలుగు కథ

మూడోనాడు పొద్దుట తెలుగు కథ—సాంకేతిక విలువలు అనే విషయంమీద జరిగిన గోష్ఠి కూడా మంచి వసందుగానే సాగింది "స్వాతంత్ర్యానంతరం తెలుగు

(మిగతా 4వ పేజీలో)

విశాఖ సాహితి సభలలో పాల్గొన్న ప్రముఖులు శ్రీయుతులు ఎం.ఆర్. అప్పారావు, బి.కె. రావు, పురిపండా అప్పలస్వామి, ఎస్వీ జోగారావు, చాగంటి సోమయాజులు, ఆర్. ఎస్. సుదర్శనం

'ఎలుకలనిర్మూలనకు చర్యలు తీసుకోలేదు'

ఎలుకలనిర్మూలనకు ఏవో రక్షక కమిటీలను ప్రతి గ్రామంలో వేసినట్టు, గ్రామాభివృద్ధి అధికారులు ఆయా గ్రామాలలో సర్పంచ్‌లతో సహా నలుగురయిదుగురు రైతులతో చర్చలు జరిపి ఎలుకల నివారణకు చర్యలను గైకొనినట్టు కృష్ణాజిల్లా వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ 11వ తేదీన దినపత్రికలలో చేసిన ప్రకటన ఆశ్చర్యకరంగా వున్నది.

ఇంతకు ముందు కూడా ప్రతి సమితికి ఎంతో కొంత డబ్బును ఎలాట్ చేస్తున్నట్టు ప్రకటనలు కూడా పత్రికలలో వెలువడినాయి.

నాకు తెలిసినంతవరకు కంకిపాడు పంచాయతీ సమితి ప్రాంతంలో ఏ ఒక్క గ్రామంలోను ఇలాంటి ఏర్పాట్లు జరిగినట్టు లేదు. అనేకమంది పంచాయతీల సర్పంచ్‌లను ఈ విషయమై విచారించగా ఆ విషయమై తమకేమీ తెలియదని వారుఅన్నారు.

అనేకచోట్ల మాగాణి పొలాలలో బాగా ఎదిగిన వరిదుబ్బులను ఎలుకలు విపరీతంగా కొట్టివేస్తున్నాయి.

గ్రామాలలో ఇంతవరకు ఏమీ నివారణ చర్యలను తీసికోలేదు.

గ్రామాభివృద్ధి అధికారులుకాని, వ్యవసాయ శాఖోద్యోగులుకాని ఇంతవరకు ఈ విషయమై రైతులతో ఏవిధమైన చర్చలు జరపలేదు.

డిప్యూటీ డైరెక్టరు సూచించిన విధంగా వెంటనే చర్యలను తీసికోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

కనకమేడల వెంకటరామయ్య,
కార్యదర్శి, సమితి కాంగ్రెసు,
నెప్పల్లి, కృష్ణాజిల్లా

జన వాక్యం

మహిళలపట్ల న్యూనతాభావం

కన్యలకు వివాహం కాగానే పురుషునకు అర్థాంగి అవడంవల్ల ముందు వున్న పుట్టింటివారి పేరు మారి, భర్త ఇంటి పేరు పెట్టుకోవడం మనకు ఆచారంలో వున్నది.

పిల్లలను "మీ తండ్రి పేరు ఏమిటి?" అని అడుగుతారే కాని తల్లిపేరు అడుగరు.

అవసరమైనచోట్ల తండ్రిపేరు వ్రాస్తారే కాని, తల్లి పేరుకు ప్రాధాన్యతను ఇవ్వడం లేదు. తల్లి జీవించివుండి, తండ్రి మరణిస్తే, తండ్రి పేరు వ్రాయవలసినపుడు కూడా లేట్ సో అండ్ సో అని వ్రాస్తున్నారేకాని అప్పుడయినా తల్లి పేరును వ్రాయడం లేదు.

దీనివల్ల స్త్రీలకు గుర్తింపు లేకుండా పోయింది. ఇది చాలా శోచనీయమైన విషయం.

కనపడని దేవుడు లేడనే వారు వుండవచ్చు. కాని ఏ గర్భంలో నుంచి తాను ఉద్భవించినాడో ఆ తల్లిని లేరనేవారు వుండరు కదా!

తండ్రిపేరును నమోదు చేసే సందర్భాలలో తల్లిపేరును కూడా నమోదు చేయించడంలో రాష్ట్ర ప్రభుత్వం వారు ఉగ్రత తీసికొనవలసినది గా. స్త్రీ సంక్షేమ శాఖ వారు కూడా ఈ విషయంలో గట్టి కృషి చేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాను.

కొల్లా వెంకయమ్మ,
ఉయ్యూరు, కృష్ణాజిల్లా

ఏలూరు సిటీ బస్సులు

పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు పట్టణంలో సిటీబస్సులు మొదలయి నెలరోజులకుపైగా అయినా, ఇంకా వాటికి నిర్ణీత సమయాలు లేవు వాటి ఇష్టం వచ్చినట్టు వచ్చివెడుతున్నాయి.

నిర్ణయించిన బస్సులన్నికూడా ఇంకా రాలేదు.

ఎన్. వి. ఆర్. వరప్రసాద్,
ఆశోక్‌నగర్, ఏలూరు

గ్రంథాలయోద్యోగులు

గ్రంథాలయాల చట్టం 1948లో రూపొందించినది. 1950లో అమలులోకి వచ్చినది. 1952 నుంచి ఇప్పటి జిల్లా గ్రంథాలయాల సంస్థలు పని చేస్తున్నాయి.

వాతికేంద్రం గుర్తించినా వాటి ఉద్యోగులకు ఎలాంటి సౌకర్యాలు లేవు. మొన్న మొన్నటి వరకు కనీసం నెలనెలా జీతాలకు కూడా నోచుకోలేదు.

ఉద్యోగుల పరిస్థితి అనిశ్చిత వాతావరణంలో వున్నది. ఉద్యోగులకు పెన్షన్, ప్రావిడెంటు ఫండు, గ్రాట్యుటీ మొదలయిన సౌకర్యాలులేవు.

కాసన సభలలో వెలువల గ్రంథాలయోద్యోగులకు ఇతర ఉద్యోగులతోపాటు సౌకర్యాలను కలుగచేస్తామని మంత్రులు ఎన్నోసార్లు హామీలను ఇచ్చారు. ఏమీ జరగలేదు.

1975లో ప్రభుత్వం గ్రంథాలయోద్యోగులను స్థానిక సంస్థల ఉద్యోగులుగా పరిగణించి, వారికి ఇచ్చే సౌకర్యాలను ఇవ్వాలని ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. నేటికీ అది అమలుకాలేదు.

వి. పాండురంగమూర్తి, అనంతపురం

క్రికెట్ క్రీడాకారుల ఎన్నికలో తగు శ్రద్ధ

ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న క్రికెట్ సిరీస్‌లో ఇంగ్లండ్, ఆస్ట్రేలియాపై 3—0 ఆధిక్యతతో గెలుచుకోవడం, "యాషెస్"ను కైవసం చేసుకోవడం అత్యంత ఆశ్చర్యకరమైన వార్తలు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన "ఆస్టిన్" ఓడిపోవడం మరీ విశేషం.

ఇంగ్లండ్ జట్టు తమ బ్యాటింగ్, బౌలింగ్ ప్రతిభను చూపి కెప్టెన్ బ్రెయిర్లీకి విజయ పరంపర చేకూర్చారు. ఇంతకు ముందు కెప్టెన్‌గా వున్న టోనీ గ్రెగ్ సారించలేని విజయాన్ని కెప్టెన్ బ్రెయిర్లీ సాధించాడు. థామస్ లిల్లీ పరిజ్ఞానతో ఆస్ట్రేలియాకు గ్రహణం పట్టింది.

ఏ దేశమైనా ఘన విజయాన్ని సాధించవలసినంటే కేవలం బ్యాట్స్‌మెన్ ప్రతిభ చాలదు దానికితోడు బౌలింగ్ ప్రతిభ కూడ వుండాలి. 1976-77 లో ఇంగ్లండుకు, ఇండియాకు జరిగిన సిరీస్‌లో మన బౌలర్లు ఎంత ప్రయత్నించినా, బ్యాట్స్‌మెన్ విఫలమైన కారణంగా మనం ఆసిరీస్"ను పోగొట్టుకున్నాం.

మద్రాసులో జరుగనున్న క్రికెట్ శిక్షణ శిబిరంలో మన ఆటగాళ్ళు వారి ప్రతిభతో ఆస్ట్రేలియా మెడితాలు. మన క్రికెట్ కంట్రోల్ బోర్డువారు ఆటగాళ్ళ ఎన్నికలో తగు శ్రద్ధ వహిస్తారని ఆశిస్తున్నాము.

క్రొత్త వారికి (ఉదాహరణకు నరసింహారావు) వారి ప్రతిభనుబట్టి అవకాశం కల్పించవలసినదిగా కోరుతున్నాం.

కంతంనేని రమేష్,
కల్లూరు సత్యనారాయణ,
పెదగాదెలపర్రు, గుంటూరు జిల్లా

ఇన్‌స్పెక్టర్ విక్రమ్

రచన : రాయీవాయీ



'ఎగిరేపళ్ళాల' అసలు బండారం

"ఎగిరే పళ్ళాలు" (ఫ్లయింగ్ సాసర్లు) అసలు నిజంగా వున్నాయా? ఉన్నాయని కొందరు, లేవని కొందరు వాదిస్తారు. ఇవి గ్రహాంతరవాసుల రవాణా సాధనాలని, ఇతర గ్రహాలవారు ఈ ఎగిరే పళ్ళాలలో భూమ్యాన ఇతర గ్రహాలకు షికారు వెడుతూ వుంటారనే వాదన వుంది. అసలు వున్నాయా లేవో ఇమిడ్చిగా తెలియదు. కాబట్టి వాటికి "అన్‌అయిడెంటిఫైడ్ ఆబ్జెక్ట్స్" అని నామకరణం చేశారు.

కాని, ఇవి నిజంగా వున్నాయని, భూగోళంలో జరిగే కొన్ని కార్యకలాపాలలో జోక్యం కల్పించుకుంటాయని వెల్లడైంది.

ఎగిరేపళ్ళాల పరిశోధకుడు రాబర్ట్‌వారి అమెరికన్ శాస్త్రవేత్త. నూజెర్సీ రాష్ట్రంలోని కాండే పట్టణంలో ప్రసంగిస్తూ ఈ ఎగిరే పళ్ళాల గురించి ఒక రహస్యం వెల్లడించాడు.

ఈ ఎగిరే పళ్ళాలు 1967, 73 సంవత్సరాలలో జరిగిన అరబ్—ఇజ్రాయెల్ యుద్ధాలలో ప్రముఖ పాత్ర వహించాయట. ఇవి ఇజ్రాయెల్‌పక్షం వహిస్తూ ఇజ్రాయెల్ సైనికులను రక్షించడమేకాక, కొన్ని వేల మంది అరబ్ సైనికులు అతి స్వల్ప సంఖ్యలో వున్న ఇజ్రాయెల్ సైనికులకు లొంగిపోయేటట్టు చేశాయట.

"ఇజ్రాయెల్ దేవుని రాజ్యం. ఏదో విధంగా దేవుడు ఆ దేశాన్ని ఆదుకుంటూ వుంటాడు" అని ఆ శాస్త్రవేత్త సెలవిచ్చాడు.

అమెరికన్ శాస్త్రవేత్త చెప్పిన ఈ "ఎగిరే పళ్ళాలు" ఏమిటి అసలు? ఒకవేళ అమెరికన్ "పోరాటం" విమానాలు కాదుకదా ఆయన దృష్టిలో వున్నది? ఇనే అయితే అమెరికా పెద్ద సంఖ్యలో వీటిని ఇజ్రాయెల్‌కు సరఫరా చేసింది. అటువంటప్పుడు అమెరికాలో తయారైన ఈ "ఎగిరే పళ్ళాలు" నిజంగా వున్నాయనే మనం నమ్మాలి.

ఇండోర్‌లో మందుల కుంభకోణం

ఇండోర్, ఆగస్టు 25— ఇండోర్‌లో మందుల కుంభకోణంకు సంబంధించిన మరి పెక్కు విషయాలు బయటపడినవి.

ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి దొంగిలించిన మందుల వ్యాపారం గురించి దర్యాప్తులో దొంగ లేబిల్స్‌తో మాత్రలను తయారు చేస్తున్నవారి గురించి ఆచూకీ లభించింది.

అటువంటి దొంగలేబిల్స్‌తో మాత్రలు తయారుచేస్తున్న 30 మంది ఉత్పత్తిదారులకు మధ్యప్రదేశ్ డ్రగ్ కంట్రోలర్ ఉత్పత్తి నిలిపివేయవలసిందిగా నోటీసులు జారీ చేశారు.

ఈనెల మొదటి వారంలో మొత్తం ఒక లక్ష అరవై వేల రూపాయలకు పైగా విలువగల నకిలీ మందులను, ఆసుపత్రుల నుంచి దొంగిలించిన మందులను, డాక్టర్ల కూపన్లీమ్, గడువు దాటిపోయిన మందులను అధికారులు స్వాధీనపరుచుకొన్నారు. ఆ సందర్భంలో 10 మందిని అరెస్టు చేయడం జరిగింది.

సూక్తిసుధలు

ప్రజాస్వామ్యానికి చేయూత నిచ్చే చేతికర్ర వంటిది పత్రికా స్వాతంత్ర్యం.
— వెండెల్ విల్కీ.

1977 ఆగస్టు 27 శనివారం	1977 ఆగస్టు 28 ఆదివారం
శ్రీ పింగళ నామ సంవత్సర శ్రావణ శు॥ చతుర్దశి తె॥ 3-03 శ్రావణం సా॥ 6-12 వర్జ్యం: రా॥ 10-05 నుంచి 11-38 వరకు	శ్రీ పింగళ నామ సంవత్సర శ్రావణ పౌర్ణమి తె॥ 1-43 ధనిష్ఠ: సా॥ 4-27 వర్జ్యం: రా॥ [illegible] నుంచి 2-08 వరకు

చిత్రసీమ

నవరసభరిత వర్ణచిత్రం "యమగోల"

"మా చిత్ర నిర్మాణం పూర్తి అయింది. అక్టోబరు 21 న దసరా కానుకగా విడుదల చేస్తున్నాం!" అన్నారు ప్రముఖ ఛాయాగ్రాహకుడు, నిర్మాత ఎస్. వెంకటరత్నం ఇటీవల వారి కార్యాలయంలో కలుసుకున్నప్పుడు. తాతినేని రామారావు దర్శకత్వంలో శ్రీ ఎల్లపీ పిలిమ్స్ పతాకక్రింద ఆయన నిర్మించిన నవరసభరిత వర్ణచిత్రం "యమగోల"లో నటరత్న ఎన్. టి. రామారావు, జయప్రద నాయక, నాయికలుగా నటించారు. ఈ చిత్రంలోని మూడు యుగళ గీతాలను నెల్లూరు పరిసర ప్రాంతాలలో

"యమగోల"లో ఎన్.టి.ఆర్., జయప్రద

ఎన్. టి. రామారావు, జయప్రదలపై చిత్రీకరించారు. కళాదర్శకులు యస్. కృష్ణారావు పరిశ్రమ పుణ్యం వుట్టిపడేలా అద్భుతంగా రూపొందించిన ఇంద్రలోకం సెట్‌లో రంభ, ఊర్వశి, మేనకలపై చిత్రీకరించిన ఆడు మిమిషాల వాట ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించగలదు. చిత్రంలోని అన్నిపాటలకు సంగీత దర్శకుడు చక్రవర్తి మళ్ళీ మళ

శ్రీలంకలో రాజకీయ నాయకుల నిర్బంధం

ఉత్తరాదికి వేలాది నిర్వాసితుల తరలింపు

శ్రీలంక, ఆగస్టు 25— శ్రీలంకలో ప్రస్తుతం జరుగుతున్న దౌర్జన్యకాండ వెనుక రాజకీయవేత్తల కుట్ర కలదని ప్రభుత్వం భావించిన దరిమిలా నేడు దేశంలో 50 మంది రాజకీయ నాయకులను అరెస్టు చేశారు.

శ్రీలంకలో తమిళుల ఆస్తులను దోపిడీ చేయడం, వారి ఇళ్ళను తగులబెట్టడం తగ్గినట్లు కనిపిస్తున్నదికాని, ఇంకా పూర్తిగా ఆగిపోలేదు.

సైన్యం, నౌకాదళం, విమానదళం పోలీసుల సహాయంతో తీవ్రంగా గస్తీచర్యలు జరుపుతూ ప్రభుత్వ ఆస్తులను కాని, ప్రయివేట్ ఆస్తులను కాని తగులబెట్టే వారిపై కాల్పులు జరుపుతున్నారు. వదంతులను వ్యాపింపచేసే వారిని అరెస్టు చేస్తున్నారు.

దౌర్జన్య చర్యలవలనను, దౌర్జన్యాలను అణచివేయడానికి పోలీసులు గైకొన్న చర్యలలోను మొత్తం 70 మంది మరణించినట్లు అధికారవర్గాలవారు చెబుతున్నారు. అయితే అనధికార వర్గాలవారు మరణించిన 150 మంది మరణించినట్లు పేర్కొంటున్నారు.

శ్రీలంకలో మొత్తం 2000 మందిని అరెస్టుచేశారు. ఇదివరకు అధికారపక్షం ప్రస్తుతం ప్రతిపక్షమైన శ్రీమతి బండారనాయకే నాయకత్వంలోగల శ్రీలంక ఫ్రీడం పార్టీకి చెందిన నాయకులతోసహా మొత్తం 50 మంది రాజకీయవేత్తలను అరెస్టు చేశారు.

అరెస్టయినవారిలో ఇదివరకటి శ్రీమతి బండారునాయకే ప్రభుత్వంలోని మాజీ మంత్రి, ఉపమంత్రికూడా వున్నారు.

దేశంలో ఇప్పుడు జరుగుతున్న దౌర్జన్యకాండ వెనుక రాజకీయ కుట్ర వున్నదంటూ నిన్న అధికారపక్షమైన యునైటెడ్ నేషనల్ పార్టీ చేసిన ఆరోపణ తర్వాత రాజకీయవేత్తల అరెస్టులు జరిగాయి

అల్లర్లు జరిగిన ప్రాంతాలలో పోలీసులు 5 లక్షల రూపాయల విలువగల ఆస్తులను స్వాధీనం పర్చుకున్నారు.

కొలంబోలోను, గాలేలోను అనేక యితర ప్రాంతాలలోనుగల శిబిరాలలోని 25000 మంది తమిళులను ఉత్తర ప్రాంతాలకు వంపడం ప్రారంభమైంది. నిన్న వీరిని తీసుకుని 3 నౌకలు బయలుదేరాయి.

ఉత్తర రాష్ట్రం రాజధాని అయిన జాఫ్నాను నిర్వాసితులలో నిన్న సింహళ విమానసంస్థ 8 విమానాలను నడిపింది నిర్వాసితులను ఉత్తర ప్రాంతాలకు తరలించడానికి ప్రత్యేక రైళ్ళను, బస్సులను, గట్టి సాయుధబందోబస్తుతో నడిపారు.

శ్రీలంక సైన్యాధిపతి మేజర్ జనరల్ అట్టిగాలే విలేకరులతో ప్రసంగిస్తూ, మరో 48 గంటలలో పరిస్థితి మామూలు స్థాయికి చేరుకొంటుందని తెలిపారు.

వరుసగా నాలుగవ రోజున కర్ఫ్యూ విధింపు

కొలంబో, ఆగస్టు 26— శ్రీలంక అంతటా వరుసగా నిన్న నాలుగవ రోజున కూడా రాత్రిపూట కర్ఫ్యూ విధించారు. 12 రోజులుగా తమిళ ప్రజలపై సాగుతున్న జాతి విద్వేష దౌర్జన్య కాండను అదుపు చేయడంలో సైనిక దళాలు, పోలీసు సిబ్బంది ఇంకా నిర్విరామంగా పనిచేస్తూనే వున్నారు.

నిన్న రాత్రి ఎనిమిది గంటలనుంచి నేడు ఉదయం నాలుగు గంటలవరకు కర్ఫ్యూ అమలులో వుంది. సింహళీయులు, తమిళులు కూడా నివసించే ట్రిన్‌కొమాలీ జిల్లాలో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే వుంది. తూర్పు కోస్తాన వున్న ఈ జిల్లాలో ఆరు గంటలనుంచి వెల్లవాడ దినమున నాలుగు గంటలవరకు కర్ఫ్యూ అమలులో వుంటుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఐ. జె. నాయుడు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఆగస్టు 25— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఐ. జె. నాయుడు డిసెంబర్‌లో పదవిని స్వీకరిస్తారని ఉన్నతస్థానీయంగా తెలుస్తున్నది. నేడు శ్రీ నాయుడు ముఖ్యమంత్రి శ్రీ వెంగళ రావును కలుసుకున్నారు.

కేంద్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. జె. కామత్ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి వస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని అధికారులు శ్రీ రామ్ కె. వేదా, శ్రీ జి. వి. రామకృష్ణ కేంద్ర సర్వీసుకు వెడతారని తెలుస్తున్నది.

విలస గ్రామంలో అప్పర్ ప్రయిమరీ స్కూలు ఏర్పాటు

ముత్తేశ్వరం, ఆగస్టు 26— ఇటీవల తూర్పు గోదావరి జిల్లా విలస గ్రామంలో తాడోపేడా తేల్చుకున్న ప్రయిమరీ స్కూలుకు కార్యదర్శి శ్రీ జె.వి.ఎస్.ఎస్. బాబూరావు శంకుస్థాపన చేశారు.

అరవకరగతిని వి. డి. ఓ. శ్రీ రామచంద్రరావు ప్రారంభించారు. సభకు సమితి ప్రెసిడెంటు శ్రీ చిరంజీవిరావు అధ్యక్షత వహించారు.

సమ్మెవల్ల కేంద్ర గిడ్డంగులలో సరకుల రవాణా స్తంభన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 25— కేంద్ర గిడ్డంగుల సంస్థ ఉద్యోగులు ఈ నెల 18 నుంచి నిరవధిక సమ్మె జరుపుతున్నందువల్ల, రాష్ట్రంలోని 26 గిడ్డంగుల నుంచి వివిధ వస్తువుల రవాణా స్తంభించిపోయింది.

ఈ గిడ్డంగులలో పనిచేస్తున్న మొత్తం 850 మంది సమ్మెలో పాల్గొంటున్నట్టు ఉద్యోగుల సంఘం ప్రాంతీయ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. హెచ్. శాస్త్రి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

సోదర సంస్థ అయిన ఫుడ్ కార్పొరేషన్‌తోపాటు ఉద్యోగపరిస్థితులు కల్పించవలసిందని గిడ్డంగుల సంస్థ ఉద్యోగులు కోరుతున్నారు. కేంద్ర గిడ్డంగుల సంస్థ ప్రారంభించి 20 ఏళ్ళు అయినా, ఉద్యోగులకు పనిభారం పెరగడం మినహా సర్వీసు పరిస్థితులలో ఏమాత్రం మెరుగుదల లేదని శ్రీ శాస్త్రి తమ ప్రకటనలో పేర్కొనడం జరిగింది.

1975-76, 1976-77 సంవత్సరాలకు బోనస్ 20 శాతం ఇవ్వాలని, కక్ష సాధింపు చర్యలు, విదనాడాలని తొలగించిన ఉద్యోగులను బేషరతుగా తిరిగి పనిలోకి తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు.

కాంగ్రెస్ అకౌంట్లపై ఆడిట్ నిర్వహణ

శ్రీ వి. బి. రాజు పెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 25— కాంగ్రెసు పార్టీ, దాని అనుబంధ సంస్థలకు చెందిన అన్ని అకౌంట్లపై ఆడిట్ జరుగుతున్నట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు పెల్లడించారు.

పార్టీ నిధుల దుర్వినియోగం జరిగినట్టు వచ్చిన ఆరోపణలపై వ్యాఖ్యానించడానికి శ్రీ రాజు నిరాకరించారు.

జనరల్ రైనా రష్యాపర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 25— సైన్యాధికారి జనరల్ టి. రైనా ఈ నెలాఖరునుంచి ఎనిమిది రోజులపాటు సోవియెట్ యూనియన్‌లో అధికార పర్యటన జరుపుతారు.

సోవియెట్ యూనియన్ సైనిక దళాల ప్రధానాధికారి, రక్షణశాఖ డిప్యూటి మంత్రి జి. జె. పావ్‌లోవిస్కి గత ఏడాది ఇచ్చిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని జనరల్ రైనా ఈ పర్యటన జరుపుతున్నట్టు నేడిక్కడ విడుదలైన అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

దక్షిణాఫ్రికాలో మూడు పార్లమెంటులు ముగ్గురు ప్రధానులు

ప్రభుత్వం ఆలోచన

కేప్‌టౌన్, ఆగస్టు 25—దక్షిణాఫ్రికాలో మూడు పార్లమెంటులను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. వీటిలో ఒకటి తెల్ల జాతి ప్రజలకు, రెండవది భారతీయ సంతతివారికి, మూడవది మిశ్రమ నల్లజాతివారికి వుంటాయి.

మూడు పార్లమెంటులకు ముగ్గురు ప్రధాను లుంటారని దక్షిణాఫ్రికా ప్రధాని శ్రీ పి.డబ్ల్యు. బోథా నిన్న రాత్రి ప్రకటించారు.

ఈ పార్లమెంటులు ఆయా ప్రజలకే చెందిన అంశాలను పరిశీలిస్తాయని, తగు చర్యలు తీసుకొంటాయని శ్రీ పి.డబ్ల్యు. బోథా తెలిపారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వంలోని భారతీయుల వ్యవహారాల శాఖ, నల్లజాతి వ్యవహారాల శాఖను రద్దుచేస్తారు. కొత్తగా ఏర్పడే మంత్రివర్గాల సమాఖ్య అన్ని అంశాలను పరిశీలిస్తాయి.

పారహక్కుల చట్టం అమలుకు రాష్ట్రాలకు ఆర్థిక సహాయం

—కేంద్రం ఆలోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 25—పారహక్కుల రక్షణ చట్టాన్ని పటిష్ఠంగా అమలుచేయడానికి వీలుగా నిర్ణీత కాలం వరకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక సహాయం చేసే పథకం కనిపిస్తున్నది.

అయిదు సంవత్సరాలలో దేశంలో అస్పృశ్యతలను రూపుమాపగలమని ప్రధాని చేసిన వాగ్దానాన్ని అమలుజరపడానికై కేంద్రం పరిశీలిస్తున్న సమగ్ర కార్యక్రమంలో పై అంశం ఒక భాగంగావుంది. కొన్ని ప్రత్యేక ప్రాంతాలలో అమలు జరపడానికై ఆర్థిక, సాంఘిక అంశాలు గల ఒక కార్యక్రమాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది

సమగ్ర కార్యక్రమం గురించి పరిశీలించడానికి హోం శాఖ ఏర్పాటుచేసిన అంతర్-మంత్రిత్వ శాఖల సంఘం సమావేశానికి నేడు హోం శాఖ సహాయ మంత్రి శ్రీ దనిక్‌లాల్ మండల్ ప్రారంభోత్సవం చేశారు.

విజయవాడలో బ్యాంకి ఉద్యోగుల రిలే నిరాహారదీక్షలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 26—విజయవాడ కోఆపరేటివ్ బ్యాంకి సిబ్బంది నేటి నుంచి రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. ఈ రోజు వి.సి.సి. బ్యాంకి ఉద్యోగి శ్రీ డి.వి. ఆర్. ఎస్. చలపతి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు ఉద్యోగి శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం దీక్షలో కూర్చున్నారు.

సమ్మె చేస్తున్న బ్యాంకు ఉద్యోగుల కోర్కెలను సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగులను ఉపయోగించుకోవడం విరమించాలని, బ్యాంకి యాజమాన్యానికి ప్రభుత్వం మద్దతు ఇవ్వడం విరమించాలని ఉద్యోగులు నినాదాలు చేశారు.

బ్యాంకు ఉద్యోగులు నేటికి తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్నారు.

సోవెటోలో మరో నల్లజాతి యువకుని కాల్చివేత

జోహన్స్‌బర్గ్, ఆగస్టు 26— సోవెటో పట్టణంలో నిన్న జరిగిన సంఘర్షణలో మరో నల్లజాతి యువకుని పోలీసులు కాల్చివేశారు.



ఆగ్నేయ, యూరు ఆసియా దేశాలలోని భారత దౌత్య కార్యాలయాధిపతులు ఈనెల 24న ఢిల్లీలో రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి శ్రీ ఎన్. సంజీవరెడ్డిని కలుసుకొన్నప్పటి దృశ్యం

"కోకా-కోలాపై చర్య అమెరికా వ్యతిరేక వైఖరితో కాదు"

న్యూయార్కు సమావేశంలో శ్రీ ధారియా స్పష్టీకరణ

న్యూయార్క్, ఆగస్టు 26 — కోకా-కోలా కంపెనీపై గైకొన్న చర్యను అమెరికా వ్యతిరేక వైఖరిగా కొందరు చిత్రించడం ఇండియాపై దుష్ప్రచారం చేయడమేనని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మోహన్ ధారియా స్పష్టం చేశారు.

అమెరికాలోని మా సోదరులు, స్నేహితులకు ఈ చర్య ఏ మాత్రం వ్యతిరేకం కాదని స్పష్టం చేస్తున్నాను అని శ్రీ ధారియా అన్నారు.

పెట్టుబడులను 40 శాతానికి తగ్గించుకోవాలని, కోకా-కోలా మూల పదార్థం రహస్యాలను తెలియజేయాలని ప్రభుత్వం కోరడం ఈ ఒక్క కంపెనీని మాత్రమే ఉద్దేశించిన చర్యకాదని ఆయన చెప్పారు. ఇండియాలో పెక్కేళ్ళుగా పనిచేస్తున్న విదేశీ సంస్థలను భారతీయం చేయాలన్నది ప్రభుత్వ విధానమని శ్రీ ధారియా వివరించారు.

కోకా-కోలా కంపెనీపై గైకొన్న చర్య పాక్షిక దృష్టితో తీసుకున్నది కాదని ఆయన చెప్పారు. పారిశ్రామిక చట్టం ప్రకారం, ఇండియాలో పనిచేస్తున్న విదేశీ కంపెనీలు మెజారిటీ పెట్టుబడులు భారతీయులకు వుండే విధంగా మార్పులు చేయవలసి వుంది.

దాదాపు 70 సంస్థలు ప్రభుత్వ విధానానికి అనుగుణంగా నడుచుకున్నాయి. కోకా-కోలాతో సహా మరి పెక్కు కంపెనీలు కూడా ఇదే విధంగా పెట్టుబడులలో మార్పు చేయడానికి అంగీకరించాయి. కాని, కోకా-కోలా కంపెనీ తన పానీయం తయారీకి ఉపయోగించే మూలపదార్థం వివరాలను వెల్లడించడానికి మాత్రం నిరాకరించింది. ఆరోగ్య శాఖకు కూడా తెలియజేయడానికి ఇష్టపడలేదు.

ఈ విధంగా భాద్యవస్తువులు ఆరోగ్య శాఖ తనిఖీకి కూడా అతీతంగా వుండే దేశం మరొకదానిని దేనినైనా మీరు చూపగలరా? అని శ్రీ ధారియా ప్రశ్నించారు.

కేవలం ఆరు లక్షల రూపాయల విలువగల విదేశమారక ద్రవ్యంతో కోకా-కోలా కంపెనీ ఇండియాలో వ్యాపారం ప్రారంభించింది. అది ఇప్పటికి ఆరున్నర కోట్ల విలువైన విదేశీ మారక ద్రవ్యం స్వదేశానికి పంపింది అని శ్రీ ధారియా చెప్పారు. దీనికితోడు మరి మూడు కోట్ల రూపాయల విరుదలకు రిజర్వు బ్యాంకి అనుమతి లభించవలసివుంది అని కూడా ఆయన తెలిపారు.

పాదియాలు, టూత్‌పేస్టుల వంటి వస్తువుల కంటె, విద్యుచ్ఛక్తి, వ్యవసాయం తదితర లభిస్తే ఎక్కువకాలం ఇండియా అత్యధిక ప్రాధాన్యం ఇవ్వవలసి వుందని ఆయన చెప్పారు. ఆధునిక విజ్ఞానంలో కూడిన ప్రాజెక్టులకు అమెరికా నుంచి మాకు సహాయం కావాలి అని ఆయన స్పష్టం చేశారు.

కోకా-కోలా కంపెనీ ఒత్తిడికి గత ప్రభుత్వం లొంగిపోయిందని ఆయన అంటూ, తమ ప్రభుత్వం మాత్రం గట్టిగా నిలబడుతుందన్నారు.

పచ్చేసెల 12న విమడ్‌లాల్ కమిషన్ ప్రాథమిక సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 26— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, తదితర మరికొందరు మంత్రులతో వచ్చిన ఆరోపణల విచారణకు నియమించబడిన విమడ్‌లాల్ కమిషన్ ప్రాథమిక సమావేశం వచ్చేనెల 12న బొంబాయిలో జరుగుతుంది.

ఈ సమావేశంలో విచారణ విషయమై కమిషన్ అనుసరించవలసిన విధానం, తదితర ప్రాథమికాంశాలను గురించి చర్చించి, ఒక నిర్ణయానికి రావడం జరుగుతుందని నేడిక్కడ విడుదలైన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రజలు పాల్గొనవచ్చు

శ్రీ ఫెర్నాండెజ్ హైదరాబాదు రాక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26— భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య 18వ సమావేశంలో పాల్గొనే నిమిత్తం కేంద్ర పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్, నేటఉదయం 11-45 గంటలకు ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చారు.

బేగంపేట విమానాశ్రయంలో శ్రీయుతులు గౌతు లచ్చన్న, వి. రామారావు, వి. అయ్యపురెడ్డి, ఎ. శివరామశాస్త్రి తదితర రాష్ట్ర జనతాపార్టీ నాయకులు, నగర జనతాపార్టీ నాయకులు శ్రీ ఫెర్నాండెజ్‌కు స్వాగతం చెప్పారు

విమానాశ్రయంనుంచి ఆయన లేక్‌వ్యూ అతిథి గృహానికి వెళ్ళారు.

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26—తెలంగాణలో చెదురుమదురు జల్లులు పడ్డాయి, రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలలో వాతావరణం పొడిగా వుంది.

రానున్న 48 గంటలలో రాష్ట్రంలో పలుచోట్ల ఒక మోస్తరునుంచి భారీవర్షాలు పడవచ్చు.

ఆదిలాబాద్‌లో ఆరు సెంటీమీటర్ల వర్షం రికార్డయింది. బోధన్‌లో రెండు, మెదక్, సంగారెడ్డిలో ఒక సెంటీమీటరు చొప్పున వర్షం కురిసింది.

నగరంలో వాతావరణం:- ఉష్ణోగ్రత: గరిష్ఠం-28 డిగ్రీలు, కనిష్ఠం: 22 డిగ్రీలు గాలిలో తేమ: 79 శాతం, వర్షపాతం: 2.8 మిల్లీ మీటర్లు.

నేపాల్‌తో వాణిజ్యం, రవాణాకు వేర్వేరు ఒప్పందాలు

ఖట్మాండూ, ఆగస్టు 26— వాణిజ్యం, రవాణాలకు వేర్వేరు ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఇండియా సంసిద్ధత, ఎగుమతికై ఉద్దేశించిన పరిశ్రమలకు దోహదం చేయగలదని వ్రస్తుత అనిశ్చిత పరిస్థితి తొలగిపోగలదని నేపాల్ పారిశ్రామిక వాణిజ్య మండలి ప్రకటించింది.

మృతి

విజయవాడ, ఆగస్టు 26— శ్రీ కాటూరి కొండలరావు ఈ నెల 18న హైదరాబాద్‌లో ఆయన కుమారుని గృహంలో హృద్రోగం వల్ల మరణించారు. ప్రముఖ కవి, కీర్తిశేషులు కాటూరి వెంకటేశ్వరరావుకు ఆయన ప్రథమ పుత్రుడు.

విజయనగరంలో బస్‌స్టాండ్‌కు స్థలం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, ఆగస్టు 26 — ఇక్కడ ఆర్. టి. సి. బస్సుస్టాండు నిర్మాణానికి రైల్వే స్టేషన్‌పక్క 15 ఎకరాల స్థలాన్ని సేకరించినట్టు, పని ప్రారంభించినట్టు జిల్లా చేనేజరు పత్రికా ప్రతినిధులకు మొన్న తెలియజేశారు.

ఇక్కడకు చేరువలో మరి 40 ఎకరాలను సేకరించినట్టు, అక్కడ పెద్ద కర్మాగారాన్ని నిర్మించడానికి నిశ్చయించినట్టుకూడా ఆయన తెలిపారు.

కర్ణాటకకు నష్టం, గోవా పట్ల ఔదార్యం

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాదనపై జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి విమర్శ

ఓజపూర్, ఆగస్టు 26— కర్ణాటకకు నష్టం కలిగేరీతిలో గోవాపట్ల చాలా ఉదారంగా వుండటానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వసంతరావు పాటిల్ ప్రయత్నించారని జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణ హెగ్డే నేడు అన్నారు.

కర్ణాటక రాష్ట్రంలోని బెల్గామ్, నుపాహలియార్‌వంటి ప్రాంతాలతో కలిపి విశాల గోమంత్ రాష్ట్రం ఏర్పాటు సూచనను మహారాష్ట్ర ముఖ్యమంత్రి సమర్థించిన విషయంపై వ్యాఖ్యానించమని పత్రికా విలేకరి అడిగినదానిపై శ్రీ హెగ్డే పైవిధంగా వ్యాఖ్యానించారు.

గోవా ముఖ్యమంత్రి హర్షం

పనాజీ, ఆగస్టు 26 — విశాల గోమంతక్ రాష్ట్రం ఏర్పాటుపై ఢిల్లీలో చర్చలు జరుపుతామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వసంతరావు పాటిల్ చేసిన సూచన పట్ల గోవా ముఖ్యమంత్రిణి శశికళా కాకోడ్కర్ నిన్న ఇక్కడ హర్షం వెలిబుచ్చారు.

ఆ సమస్యపై జనతాపార్టీ నాయకులతో తాము చర్చలు జరిపవలసివున్నదని ఆమె అన్నారు.

రాష్ట్ర జనతాపార్టీ నాయకుని ప్రకటన

పూనె, ఆగస్టు 26— మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు సరిహద్దు వివాదం పరిష్కారం గౌరవప్రదమైన, ఆమోదించిన సూత్రాలు ప్రాతిపదికగావుండాలని మహారాష్ట్ర జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వసంతరావు లిగవత్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఎవరైనా ఒకటీరెండుగా ఇరువురు శాసనసభ్యులులేదిగితే, దానికి పదిమంది సభ్యులు వ్యతిరేకిస్తారని ఆయన అన్నారు.

తన మంత్రిత్వశాఖ పట్టుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ పిర్యాదులపై ఎ పార్టీ గార్డ్‌నైనా బదిలీచేస్తే, దానికి ఇరువురుసభ్యులు మద్దతు ఇస్తారు కాగా, పదిమంది దానిని వ్యతిరేకిస్తారని ఆయన చెప్పారు.

ఒక మంచి ఏదో చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని సంకల్పించినప్పుడు కాసనసభ్యుడు దానిని వ్యతిరేకిస్తే అసెంబ్లీని ఎలా నిరోధించగలం అని మంత్రి ప్రశ్నించారు.

బెంగాల్‌లో భూమిశిస్తుస్థానే ఆదాయం పన్నుకు యోచన

కలకత్తా, ఆగస్టు 26— భూమి శిస్తును పూర్తిగా రద్దుచేసి, దానిస్థానే వ్యవసాయదారులలో వివిధస్థాయిలవారి ఆదాయాన్ని బట్టి ఆదాయం పన్ను విధించాలని బెంగాల్ ప్రభుత్వం యోచిస్తున్నట్టు ఆర్థిక శాఖమంత్రి డాక్టరు ఆశోక్‌మిత్రా నిన్న రాష్ట్ర అసెంబ్లీలో తెలిపారు.

ఈ కొత్త పన్నును అమలు జరిపేలోగా భూమి శిస్తు నుంచి మినహాయింపు పరిమితిని మాగాణి భూముల విషయంలో నాలుగెకరాలకు, మెట్ట భూములవిషయంలో ఆరు ఎకరాలకు పెంచడం జరుగుతుందని 1977-78 సంవత్సరం బడ్జెట్టు ప్రతిపాదనలను అసెంబ్లీకి సమర్పిస్తూ డాక్టర్ మిత్రా పేర్కొన్నారు.

బోనస్ ఆర్డినెన్సు సోమవారం జారీ

లక్నో, ఆగస్టు 25 — కార్మికులకు బోనస్‌ను పునస్సమీక్షించే ఆర్డినెన్సును సోమవారంకాని, మంగళవారంకాని జారీ చేయబోతున్నట్టు కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రవీంద్రవర్మ నేడిక్కడ విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

కేరళ పిరిం అవార్డు కమిటీ తన వార్షిక నివేదికలో బాలల చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని సూచించినట్టు తెలుపుతూ కేంద్రం వార్త.

విశాల గోమంతక్ రాష్ట్రం ఏర్పాటు: మహారాష్ట్ర ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 25—కర్ణాటకతో సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకొనడానికై "విశాల గోమంతక్" రాష్ట్రాన్ని ఏర్పాటుచేయడానికి మహారాష్ట్ర సిద్ధంగా వున్నదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వసంత దాదాపాటిల్ నేటి రాత్రి ప్రకటించారు.

ఈ అంశంపై కేంద్రం ఏర్పాటుచేసే ఏ సమావేశంలోనైనా పాల్గొనడానికి తాము సిద్ధంగా వున్నట్టు ఆయన విలేకరులకు తెలియజేశారు.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో పాల్గొని నేటి రాత్రి బొంబాయికి శ్రీ పాటిల్ తిరిగి వెడుతున్నారు. ఈ అంశంపై గోవా ముఖ్యమంత్రి శ్రీమతి శశికళా కాకోడ్కర్‌తో చర్చలకు తానుపూనుకొంటానని ఆయన చెప్పారు.

హోం శాఖ సహాయ మంత్రి శ్రీ ఎస్. పి. పాటిల్ సూచించినట్టుగా సరిహద్దు వివాదంసమస్యపైకర్ణాటకముఖ్యమంత్రితో చర్చలు జరుపులేరా అని అడగగా, దాని వలన ప్రయోజనం లేదని. అయితే ప్రధాని ఒక సమావేశాన్ని ఏర్పాటుచేస్తే పాల్గొంటామని అన్నారు.

గోవా ముఖ్యమంత్రి శ్రీమతి కాకోడ్కర్ ఈ ప్రతిపాదనకు హర్షం వెలిబుచ్చడంపట్ల శ్రీ పాటిల్ సంతోషం ప్రకటించారు.

ఒంగోలులో కవయిత్రి మొల్ల జయంతి

ఒంగోలు, ఆగస్టు 26— స్త్రీలకు అధిక స్థానాన్ని కల్పించిన మహిళ మొల్ల అని స్థానిక తాతా లక్ష్మీవరప్రసాద్ వాణీ మందిరంలో వర్ధమాన సమితి ఆధ్వర్యాన ఇటీవల జరిగిన మొల్ల జయంతిలో డాక్టరు శ్రీమతి పి. యశోదారెడ్డి అభివర్ణించారు.

సభకు స్థానిక సబ్ కలెక్టరు కుమారి జానకి అధ్యక్షత వహించారు.

వాగ్యావధాని శ్రీ ధారా రామనాథశాస్త్రి శ్రీమతి యశోదారెడ్డిని పరిచయం చేశారు.

వర్ధమాన సమితి గౌరవ అధ్యక్షులు శ్రీ తాతా కన్నయ్య కుటుంబం తరఫున శ్రీమతి యశోదారెడ్డిని సన్మానించారు.

తొలుత సమితి కార్యదర్శి శ్రీ ఆలపాటి రాధాకృష్ణమూర్తి స్వాగతం పలికారు. ఉపాధ్యక్షులు శ్రీ వి. వి. నరసింహారెడ్డి వందన సమర్పణం కావించారు.

పీకింగ్‌లో చర్చలవల్ల ఇతోధికావగాహన

అమెరికా విదేశాంగ మంత్రి వాన్స్ ప్రకటన

పీకింగ్, ఆగస్టు 26—తైవాన్‌గురించి తమ విభేదాలు యథాతథంగానే వున్నా మిగిలిన అంతర్జాతీయ సమస్యలపై "ఇతోధికావగాహనకు" దన వాలుగురోజుల పర్యటన దోహదం చేసిందని, చైనీస్ నాయకులతో నన్న ఇక్కడ చర్చలు ముగించిన అమెరికా విదేశాంగ మంత్రి సైరస్ వాన్స్ ప్రకటించారు

చైనా కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ హువా కో-ఫెంగ్‌తో తుది భేటీలలో ఏర్పాటైన సమావేశానంతరం పత్రికా ప్రతినిధులకు, తన పర్యటన ఫలితాలను ఆయన సమీక్షించారు

అమెరికా-చైనా సంబంధాల మెరుగుదల విషయంలో పురోగతి సాధించినట్టు ఆయన చెప్పుకోలేదు.

తైవాన్‌తో సంబంధాలు తెగతెంపులు చేసుకోవలసిందన్న చైనా కోరికే, ఉభయ దేశాలమధ్య రాయబారుల స్థాయిలో సంబంధాలకు ప్రధాన అవరోధంగా వుంటున్నది.

"చర్చలు అత్యంత ప్రయోజనకరం. ఇతోధికమైన అవగాహనతో నేను తిరిగి వెడుతున్నానన్న విషయంలో సంశయం లేదు" అని ఆయన వర్ణించారు.

తైవాన్‌తో సంబంధాల విషయంలో అమెరికా ప్రభుత్వం చైనా ఒత్తిడులను పీకింగ్ ప్రభుత్వం కూడా ఇప్పుడు అర్థం చేసుకున్నదని ఆయన అన్నారు.

అనేక విషయాలలో ఉమ్మడి ప్రయోజనాలున్నట్టు ప్రభుత్వం గుర్తించినదని ఆయన అన్నారు

అమెరికా-చైనా సంబంధాలు "మరే ఇతర దేశానికి ప్రమాదకరం కాదు" అని ఆయన సోవియెట్ యూనియన్‌కు హామీ ఇచ్చారు.

ఛైర్మన్ హువాతో నిన్నమధ్యాహ్నం 80 నిమిషాల సమావేశంలో సహా మొత్తం 12 గంటలసేపు చైనా నాయకులతో చర్చలలో ప్రస్తావనకు వచ్చిన విషయాలను వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

బీహార్ గ్రామంలో అయిదుగురి సజీవదహనం

సహర్సా (బీహార్), ఆగస్టు 26—ఇక్కడికి 40 కిలోమీటర్ల దూరంలోని కమల్పూర్ కాలం గ్రామంలోని అయిదుగురు పేదలను, ఆ గ్రామంలోని కొంత మంది వ్యక్తులు ఆదివారం సజీవదహనం చేశారు. వీరిలో ఇద్దరు హరిజనులు, ముగ్గురు యాదవ కులానికి చెందినవారు. ఈ కుటుంబాలు మేవు కోవడానికి సంబంధించిన వివాదం ఈ ఘాతుక చర్యకు దారితీసినట్టు తెలుస్తున్నది.

సహర్సా జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఏ. హైదర్, పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ఆర్. ప్రసాద్ మొన్న ఈ గ్రామాన్ని సందర్శించారు. ఆ తరువాత శ్రీ హైదర్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ సంఘటన ఈ నెల 14వ తేదీన జరిగిందని, ఈ సంఘర్షణలో ఇరువురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని, ప్రాథమిక సమాచార నివేదికలో మరి 20 మంది పేర్లు వున్నాయని చెప్పారు.

మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్. పి. యాదవ్ ఈ సంఘటనను పోలీసుల దృష్టికి తెచ్చారు.

ప్రజాస్వామ్య పటిష్ఠతకు ప్రభుత్వాలు నడవడం దుస్సాధ్యమట

బొంబాయి, ఆగస్టు 26— ప్రజాస్వామ్య విధానంలో ప్రభుత్వాన్ని నడపడం సాధ్యంకాదని మధ్య ప్రదేశ్ అటవీశాఖ మంత్రి శ్రీ రామానంద్ సింగ్ మొన్న విధాన సభలో చెప్పారు.

ఎవరైనా ఒకటీరెండుగా ఇరువురు శాసనసభ్యులులేదిగితే, దానికి పదిమంది సభ్యులు వ్యతిరేకిస్తారని ఆయన అన్నారు.

తన మంత్రిత్వశాఖ పట్టుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ పిర్యాదులపై ఎ పార్టీ గార్డ్‌నైనా బదిలీచేస్తే, దానికి ఇరువురుసభ్యులు మద్దతు ఇస్తారు కాగా, పదిమంది దానిని వ్యతిరేకిస్తారని

అక్రమనిల్వదార్లపైనిఘాకు ప్రజాసంఘాల ఏర్పాటు

జనతా కార్యకర్తలకు రాజ్‌నారాయణ్ సూచన

లక్నో, ఆగస్టు 26—అక్రమ నిల్వదార్లు, దొంగ వ్యాపారులు వినియోగదారులను దోపిడీచేయకుండా నిఘావేసి వుంచడానికై "ప్రజాసంఘాల" ఏర్పాటుకు జనతా పార్టీ కార్యకర్తలు కృషిచేయాలని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజ్ నారాయణ్ సూచించారు.

ప్రభుత్వం తన విధిని తాను నిర్వర్తిస్తుండగా, సామాన్య ప్రజలను దోపిడీ చేసే శక్తుల కార్యకలాపాలను సాగనీయకుండా చేయడంలో అధికారుల ప్రయత్నాలకు సహకరించే విధంగా ప్రజలు కూడా తమవంతు బాధ్యత నిర్వర్తించాలని ఆయన అన్నారు.

శ్రీ రాజ్‌నారాయణ్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, యాంటిసిపేటరీ బెయిల్ మనుగులో తమను తాము రక్షింతుకోవడానికి ప్రయత్నించేవారి చర్యలను బయటపెట్టడానికై "ప్రజా న్యాయస్థానాలు" ఏర్పాటు చేయాలనీ సూచించారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించాలని కొన్ని పార్టీల నాయకులు కోరుతుండడాన్ని గురించి, ప్రస్తావించి, ఈ విషయంలో తన వైఖరిని వివరించవలసిందని పత్రికాప్రతినిధులు శ్రీ రాజ్ నారాయణ్‌ను కోరగా, అటువంటి సమస్యలేదని ఆయన అన్నారు.

కేంద్ర ఆరోగ్య శాఖ కొత్త పథకాలను గురించి శ్రీ రాజ్ నారాయణ్ మాట్లాడుతూ, దేశంలోని ప్రతి జిల్లాలోను ఒక బ్లాక్‌లో "గ్రామీణ ఆరోగ్యాభివృద్ధి వైద్య కార్యాన్ని" అమలుజరపాలని సంకల్పించినట్టు తెలియజేశారు

కలకత్తాలో హోమియోపతి జాతీయ సంస్థను, ఢిల్లీలో యునాని వైద్య విధానం జాతీయ సంస్థను నెలకొల్పాలని కూడా ప్రభుత్వం సంకల్పించినట్టు ఆయన పేర్కొన్నారు.

గుంటూరు, ఆగస్టు 26— ఇటీవల గుంటూరుజిల్లా కేంద్ర సహకార బ్యాంకి స్టేడియంలో ఏర్పాటుచేసిన కొత్త కౌంటరుకు జిల్లా కలెక్టరు శ్రీ కందా మోహన్ ప్రారంభోత్సవంచేశారు. బ్యాంకి చైర్మన్ శ్రీ పుతుంబాక శ్రీరాములు అధ్యక్షత వహించారు.

లండన్‌లోని "ట్రావిస్టాక్ స్క్వేర్"లో మహాత్మాగాంధి విగ్రహ సన్నిధానంలో ఆగస్టు 15 వ తేదీన బ్రిటన్‌లోని భారతీయులు స్వాతంత్ర్యదినోత్సవం జరుపుకొన్నప్పటి దృశ్యం

అస్సాంలో వరదల వల్ల ఇళ్ళు, పంటలు ధ్వంసం

గౌహతి, ఆగస్టు 26— బ్రహ్మపుత్ర, దాని ఉపనదులకు వరదలవల్ల దిగువ అస్సాంలోని గోల్‌పారా జిల్లా ధుబ్రి, గోల్‌పారా సబ్‌డివిజన్‌లలో రెండున్నర లక్షల మంది దెబ్బతిన్నారు. 80 వేల హెక్టారులలో పంటలు దెబ్బతిన్నాయి.

ఆ ప్రాంతానికి వెళ్ళిన సమాచార్ విలేకరితో మాట్లాడుతూ, జిల్లా కేంద్రమైన ధుబ్రి పట్టణంలోని అధిక భాగం వరద నీటిలో వున్నట్టు అదనపు డిప్యూటీ కమిషనరు తెలిపారు. పెద్ద సంఖ్యలో ప్రజలు నిర్వాసితులైనట్టు ఆయన చెప్పారు.

వరద దెబ్బతిన్న ప్రాంతాలలో పెద్ద ఎత్తున సహాయ చర్యలు చేపట్టినట్టు ఆయన తెలియజేశారు.

కార్బి కొండలజిల్లా కేంద్రమైన దిపులో కూడా వందలాది మంది నిర్వాసితులైనారు. పోలీసునిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు.

రైల్వేస్టేషన్‌కు సమీపంలోని పెక్కు ఇళ్ళు కొట్టుకు పోయాయి. ఒక వంతెన కూడా దెబ్బతిన్నది. ఎలక్ట్రిసిటీ ఆఫీసు, సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫీసులో సహా పెక్కు కార్యాలయాలు నీటిలో మునిగిపోయాయి. పట్టణంలోని కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

కేంద్ర విద్య, సాంస్కృతిక వ్యవహారాల సహాయ మంత్రి శ్రీమతి రేణుకాదేవి బర్టాకి నిన్న వరద దెబ్బతిన్న కామరూప్ గోలిపారా జిల్లాలలో విమానంలో విస్తృతంగా పర్యటించారు. ఈ ప్రాంతాలలో వేలాది గుడిసెలు నీట మునిగిపోయాయి. వారితోపాటు విమానంలో పర్యటించిన సమాచార్ విలేకరికి ఆ ప్రాంతమంతా జలమయంగా కనిపించింది. ప్రజలు ఇళ్ళ కప్పులపైన ఎక్కి గడుపుతున్నారు.

బాగా వరద దెబ్బతిన్న కామరూప్ జిల్లా బామ్‌జోర్, నిమ్నా జానియా ప్రాంతాలలో ప్రజలు నాటు పడవలలో సురక్షిత ప్రాంతాలకు తరలివెడుతున్నారు. రోడ్లు మునిగిపోయాయి.

ఘగ్రా, దీప్తి నదులు కూడా పొంగుతున్నందున ఉత్తరప్రదేశ్ తూర్పుప్రాంతంలో వరదల పరిస్థితి ఏమీ మెరుగు పడడం లేదు.

ధన్‌బాద్ గనుల వద్ద కాల్పులలో ఒకని మృతి

ఆరుగురికి గాయాలు

ధన్‌బాద్, ఆగస్టు 26— ఇక్కడికి 13 కిలోమీటర్ల దూరంలోని ఇండియన్ బరన్, స్టీల్ కంపెనీకి చెందిన జిట్పూర్ గనివద్ద ఉద్రిక్తులైన గనికార్మికులను చెదరగొట్టడానికి నిన్న హోంగార్డులు కాల్పులు జరపగా ఒక వ్యక్తి మృతిచెందారు. మరి ఆరుగురు గాయపడ్డారు.

గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్పడం జరిగిందని, వారి పరిస్థితి సంతృప్తికరంగా వుందని అధికార వివేదికల ద్వారా తెలుస్తున్నది.

మరణించిన వ్యక్తిగనిలో కన్వేయర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న శ్రీ అర్జున్ తివారీగా కనుగొనడం జరిగింది.

హోమియో విద్యార్థులకోర్కెల పరిష్కారానికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26— రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ల వివిధ యోన్ని హోమియో విద్యార్థుల సమస్యలతో ముడిపెట్టరాదని రాష్ట్ర యువ జనతా వాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర యువ జనతా ప్రధాన కార్యదర్శి శ్రీ టి. మోహనరావు, యువ జనతా నగర శాఖ అధ్యక్షుడు శ్రీ జంగమరావు, తెలంగాణ హోమియోపతి డాక్టర్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కె. గోపాలకృష్ణ మొన్న ఒక సంయుక్త ప్రకటనలో వ్యాయామైన కోర్కెల సాధనకు సమ్మె చేస్తున్న హోమియో విద్యార్థులను అరెస్టు చేయడాన్ని ఖండించారు.

హోమియో హౌస్‌సర్జన్లకు స్టయిపెండ్ చెల్లించడం, హోమియోలో వెంటనే డిగ్రీ కోర్సులను ప్రారంభించడం, తదితర కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

అలిండియా రేడియో అధికారి ఒకరు లంచం తీసికొంటూవుండగా కేరళలో సి. బి. ఐ. అధికారులు పట్టుకొన్నట్టు కొచ్చిన్ వార్త.

పన్నుల నిరాకరణ ఉద్యమానికై రైతుల సమీకరణ : శ్రీ తిమ్మారెడ్డి సంకల్పం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఆగస్టు 26— వ్యవసాయదారుల సమస్యలపట్ల రాష్ట్ర ప్రభుత్వం మరింతగా శ్రద్ధవహించేట్టు ఒత్తిడి చేయడానికై పన్నుల నిరాకరణ, రవాణా బందులు మొదలైన ఉద్యమాలను జరపడానికై రాష్ట్రంలో రైతులను సంఘటితపరచాలని జనతా పార్టీ నాయకుడు శ్రీ పి. తిమ్మారెడ్డి సంకల్పించారు

పాట్నాలో మొన్న శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను కలుసుకొన్నప్పుడు, కాసు తలపెట్టిన ఉద్యమానికి ఆయన ఆశీస్సులు పొందినట్టు శ్రీ తిమ్మారెడ్డి మొన్న ఇక్కడి పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

వ్యవసాయోపకరణ అధిక ధరలు విపరీతపు పన్నులధారం కింద రైతులు నలిగిపోతున్నారని ఆయన అన్నారు.

దానికితోడు స్వప్రయోజనపరి రాజకీయ పక్షాలు, స్థానిక తగాదాలను ఉత్ప్రేక్షించి చిత్రిస్తూ, రైతులను అణచి వేయడానికై, వాటిని (ఆ తగాదాలను) కుల, వర్గ పోరాటాలుగా మార్చాలనియత్నిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు

తమ ఉద్యమం ద్వారా వెలుగులోకి తీసుకురాదలచిన సమస్యలను ప్రస్తావిస్తూ సంస్కరణల కింద విధించిన అర్థరహితమైన కమతాల పరిమితులను, తగినంతగా పరిహారం లేకపోవడాన్ని, విద్యుచ్ఛక్తి బార్జీల వసూలు పద్ధతిని ఆయన ఉదహరించారు.

జనవరి, ఫిబ్రవరి నెలలలో వ్యవసాయం చేతికందే తరుణంలోనే భూమిశిస్తుతోపాటే విద్యుచ్ఛక్తి బార్జీలను కూడా వసూలు చేయాలని ఆయన కోరారు.

ఆత్మహత్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజంపేట, ఆగస్టు 26— 30 సంవత్సరాల యువకుడు మొన్న రాత్రి ఇక్కడ జనతా ఎక్స్‌ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.

రైల్వేపోలీసులుదర్యాప్తుప్రారంభించారు.

ప్రసంగం, ఆయకట్టు ప్రాంతాలలో నీటి యాజమాన్యం — ముదుగుపేటి సౌకర్యాల అవశ్యకత, బి. ధర్మారావు, 8-30 చిత్ర సీమ, 10-05 అభిరుచి.

మద్రాసు—ఎ

ఉ॥ 7-00 ఎం. ఎస్. గోపాలకృష్ణన్: వయోలిన్, 8-00 కె. ఎస్. విశ్వయ్యావు: నాదస్వరం, కె. ఎస్. అరుణగిరి: సహకారం, కె. పి. గోవిందరాజు పిళ్లై: తవిల్, మన్నార్‌గుడి రాజగోపాల పిళ్లై: తవిల్, 10-02 సుగుణ పురుషోత్తమన్: గానం.

సెంట్రల్ వేర్ హౌస్ సంస్థ సిబ్బంది సంఘం రాష్ట్ర శాఖ సమ్మె

("ఆంధ్రజ్యోతి"ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26 — భారత ఆహార సంస్థతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, సిబ్బంది నియామకాన్ని విస్తృత పరచాలని కోరుతూ సెంట్రల్ వేర్ హౌసింగ్ సంస్థ సిబ్బంది సంఘం రాష్ట్ర శాఖ ఈ నెల 18వ తేదీ నుంచి నిరవధిక సమ్మెను ప్రారంభించింది.

సెంట్రల్ వేర్ హౌసింగ్ సంస్థ సిబ్బంది సంఘం రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. గ్వాలియర్ సింగ్ మొన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, దేశమంతటా దాదాపు 3,500 మంది ఉద్యోగులు ఈ సంస్థలో పని చేస్తున్నట్టు చెప్పారు.

భారత ఆహారసంస్థ సెంట్రల్ వేర్ హౌసింగ్ సంస్థలు రెండూ కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖకు చెందినప్పటికీ, ఎస్. సి ఐ. ఉద్యోగులకు లభించే వేతనాలు తమకు లభించడంలేదని ఆయన తెలిపారు. 1965 లో ప్రారంభించిన ఎస్. సి ఐ. లో 90 వేలమంది ఉద్యోగులు వుంటే, 1957 లో ప్రారంభించిన తమ సంస్థలో 3,500 మంది మాత్రమే వున్నారని ఆయన వివరించారు.

ప్రమోషన్ సౌకర్యాలను మెరుగుపరచడం, అర్హతవున్న నాల్గవ తరగతి ఉద్యోగులకు కూడా ప్రమోషన్లు ఇవ్వడం, ఎస్. సి ఐ. లాగా గిడ్డంగులను ఎత్తువేయడం తమ ప్రధాన కోర్కెలని ఆయన చెప్పారు.

సిబ్బందివల్ల యాజమాన్యం విరుకుపై బెరిపి విడనాడాలని ఆయన కోరారు. సెంట్రల్ వేర్‌హౌసింగ్ సంస్థ ఉద్యోగుల సంఘం దక్షిణ ప్రాంతం విభాగం నిర్వహణ కార్యదర్శి శ్రీ పి. ప్రభాకరరావు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

తెలుగు నాటకం

చివరిగోష్ఠి తెలుగు నాటకం స్థాయి గురించి అనుకోకుండా లభ్యమైనది కళాప్రపూర్ణ కె.వి. గోపాలస్వామిగారి అధ్యక్షత విశాఖలో ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారుగా నాటకరంగం మీద రంగస్థల నిర్మాణం మీద అనల్పమైన కృషి చేసి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమి అధ్యక్షులైన గోపాలస్వామిగారు ఈ గోష్ఠికి అధ్యక్షత వహించడం ఎంతో సమంజసం. అలాగే నాటక రచనలో, దర్శకత్వంలో, నటనలో అరితేరిన నిష్ణాతులు శ్రీ అంగర సూర్యారావు, శ్రీ అల్లూరి కృష్ణారావు, శ్రీ ఏ. వి రమణయ్య, శ్రీ కె. వి సోమయాజులు ఆ గోష్ఠిలో పాల్గొనడం కూడా ముదావహం. దృశ్యనాటకను గూర్చి వారంతా చెప్పగా శ్రవ్యనాటకకు ప్రస్తుతం వున్న, ఇంకా రావలసిన అవకాశాల, వ్యాప్తిని గురించి శ్రీ కాటూరి విజయపారథి వివరంగా పేర్కొన్నారు.

ఈ భారీ కార్యక్రమాలను వెనక్కి తిరిగి చూస్తే కనబడే బలహీనతలు కొన్ని; ఏ గోష్ఠి ప్రణాళికను గమనించినా వక్తలు ఎక్కువమంది కావడం, అందువల్ల ఎవరికీ తామనుకున్నది, సమగ్రంగా చెప్పే అవకాశం దొరక్కపోవడం. అలా అవకాశం దొరకదని ముందే తెలుసుకున్న వాళ్ళలాగా కొందరు వక్తలు కేవలం "తమ బందువులను, స్నేహితులను, పాట రచయితలను చూసి వలకరించిపోవడానికి" వచ్చినట్టుగా ప్రేక్షకులుగా రావడం, ఇక నిర్వహణలో—రోజుకు ఎనిమిది గంటలు సాహిత్యోపన్యాసాలూ అచిరవర్ణి మరోగంటపాటు సాంస్కృతిక ప్రదర్శన; ఇందువల్ల వాటికీ వీటికీ శ్రోతలూ ప్రేక్షకులూ వేర్వేరు అయ్యారంటే అవరూ మరి!

ఏది ఏమైనా విశాఖలో సంఘటితమైన ఈ "సాహిత్య సంక్రాంతి" నిస్సందేహంగా స్మరణీయమైన మూడు రోజుల పండుగ ఇందుకు ఏర్పాట్లు చేసిన విశాఖ సాహితీ నిర్వాహకులు ఇందులో పాల్గొని వ్యాయం చేసిన సాహితీవరులవలె అభినందనీయులే.

—సత్యాపతి

విశాఖలో మహాసభలు

(2 వ పేజీ తరువాయి)

ఖ" గురించి ఇటీవలే డాక్టరేటు పుచ్చుకున్న పోరంకి దక్షిణామూర్తి ఈ సభకు సంచాలకులు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి ఉపాధ్యక్షులు శ్రీ పురివండా అప్పలస్వామి ఈ సభకు అధ్యక్షులు.

ఇహ వక్తల్లో మాత్రం తక్కువ వారెవ్వరూలేరు. శ్రీపుండికోట బ్రహ్మజీరావు, శ్రీ దాగంటి సోమయాజులు, శ్రీకాళీపట్నం రామారావు, శ్రీ వాకాటి పాండురంగారావు, శ్రీ రామమోహనరాయ్, శ్రీ పైడి, శ్రీ అవసరాల రామకృష్ణారావు, శ్రీ సి మదన మోహనరావు, సాంకేతికంగా తెలుగు కథకి చెప్పుకోదగ్గ విలువ వుందని వీరిలో ఎలువురి ప్రసంగాలవల్ల స్పష్టమై, తెలుగు కథమీద అరిచిచి పునరుజ్జీవనం పొందగా, "తెలుగు కథని దాచుకోలేకపోతున్నాము. ఏటేటా ఎన్నెన్నో ఉత్తమ కథలు ఏటికెళ్ళినపాటిగా అయిపోతున్నా" యని పోరంకి దక్షిణామూర్తిగారి వివరణతో తెలుగు కథమీద సానుభూతిన్నీ కలిగింది!

తెలుగు నాటకం

చివరిగోష్ఠి తెలుగు నాటకం స్థాయి గురించి అనుకోకుండా లభ్యమైనది కళాప్రపూర్ణ కె.వి. గోపాలస్వామిగారి అధ్యక్షత విశాఖలో ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారుగా నాటకరంగం మీద రంగస్థల నిర్మాణం మీద అనల్పమైన కృషి చేసి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమి అధ్యక్షులైన గోపాలస్వామిగారు ఈ గోష్ఠికి అధ్యక్షత వహించడం ఎంతో సమంజసం. అలాగే నాటక రచనలో, దర్శకత్వంలో, నటనలో అరితేరిన నిష్ణాతులు శ్రీ అంగర సూర్యారావు, శ్రీ అల్లూరి కృష్ణారావు, శ్రీ ఏ. వి రమణయ్య, శ్రీ కె. వి సోమయాజులు ఆ గోష్ఠిలో పాల్గొనడం కూడా ముదావహం. దృశ్యనాటకను గూర్చి వారంతా చెప్పగా శ్రవ్యనాటకకు ప్రస్తుతం వున్న, ఇంకా రావలసిన అవకాశాల, వ్యాప్తిని గురించి శ్రీ కాటూరి విజయపారథి వివరంగా పేర్కొన్నారు.

ఈ భారీ కార్యక్రమాలను వెనక్కి తిరిగి చూస్తే కనబడే బలహీనతలు కొన్ని; ఏ గోష్ఠి ప్రణాళికను గమనించినా వక్తలు ఎక్కువమంది కావడం, అందువల్ల ఎవరికీ తామనుకున్నది, సమగ్రంగా చెప్పే అవకాశం దొరక్కపోవడం. అలా అవకాశం దొరకదని ముందే తెలుసుకున్న వాళ్ళలాగా కొందరు వక్తలు కేవలం "తమ బందువులను, స్నేహితులను, పాట రచయితలను చూసి వలకరించిపోవడానికి" వచ్చినట్టుగా ప్రేక్షకులుగా రావడం, ఇక నిర్వహణలో—రోజుకు ఎనిమిది గంటలు సాహిత్యోపన్యాసాలూ అచిరవర్ణి మరోగంటపాటు సాంస్కృతిక ప్రదర్శన; ఇందువల్ల వాటికీ వీటికీ శ్రోతలూ ప్రేక్షకులూ వేర్వేరు అయ్యారంటే అవరూ మరి!

ఏది ఏమైనా విశాఖలో సంఘటితమైన ఈ "సాహిత్య సంక్రాంతి" నిస్సందేహంగా స్మరణీయమైన మూడు రోజుల పండుగ ఇందుకు ఏర్పాట్లు చేసిన విశాఖ సాహితీ నిర్వాహకులు ఇందులో పాల్గొని వ్యాయం చేసిన సాహితీవరులవలె అభినందనీయులే.

—సత్యాపతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ ప్రింటింగ్, స్టేషనరీ & స్టోర్సు పర్చేజి (స్టోర్సు పర్చేజ్ వింగ్) డిపార్టుమెంట్, చందర్‌గూడ, హైదరాబాద్-500859 ఆం ప్ర.

నెం C1/Rc/Cycles/77-78/1009. తేది 2-8-1977

టెండరు నోటీసు

దిగువ తెలియపర్చబడిన సామాగ్రి సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు డూప్లికేటులో మా కార్యాలయమునకు 7-9-77 తేదీ మ॥ గం. 2-00 ల నాటికి లేదా అలాగుగాని అందునట్లు కోరబడుతున్నవి. సీలువేసిన టెండరు కవరుపై పనిపేరు వ్రాయాలి.

టెండర్లు 7-9-1977 తేదీ మ॥గం 3-00 లకు తెరువబడును.

కంట్రాక్టు ఖరారు అయిన తేదీనుంచి ఒక సంవత్సరం కాలం రేటు కంట్రాక్టు పద్ధతిపై సైకిళ్ళు సప్లయి చేయుట.

షరతులు మరియు నిబంధనలు :

1. సేల్సుటాక్స్ నుంచి ఇతర టాక్సులు ఏమైనా వుంటే అవి మినహాయించి రేట్లు తెలియపరచాలి. హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంటనగరాలలో స్వేచ్ఛా డెలివరికి మరియు ఆంధ్రప్రదేశ్‌లోని ఏ రైల్వే స్టేషన్ ఎఫ్ ఓ ఆర్.కు కూడా రేట్లు తెలియపర్చాలి.

2. ఈ ఎంక్వయిరీకి అనుగుణంగా సైకిళ్ళు సప్లయిచేయబడుగాను డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ వారితో రిజిస్టరు అయిన ఎస్ ఎస్ ఐ యూనిట్లు మాత్రమే రేట్లు తెలియపర్చాలి. అట్లు లేనిచో టెండర్లు తిరస్కరించబడును. రేట్లు తెలియపరచే సంస్థలు వారి కాన్సెషన్‌తోపాటు డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ వారిచే ఇవ్వబడిన ఎస్. ఎస్ ఐ. రిజిస్ట్రేషన్ సర్టిఫికెటు (ఇటీవలి ఇవ్వబడినది) జతపర్చాలి. అట్లు చేయనిచో టెండరు తిరస్కరించబడును.

3. టెండరు షెడ్యూలులో తెలిపిన విధముగా పంపిణీచేసిన వరికరాలలో సహేతుకమైన కారణాలు చూపిస్తూ టెండర్లతోపాటు నిర్ణీత శేది సమయములోపు దాఖలు చేయాలి. లేనిచో టెండర్లు తిరస్కరించబడును

4 టెండర్లు డూప్లికేటులో దాఖలు చేయాలి. లేనిచో అవి పరిశీలి చబడవు

5 టెక్నికల్ కొటేషన్లు అంగీకరించబడవు

N. B:- ఇందుకు సంబంధించి తదుపరి వివరములతోకూడిన స్పెసిఫికేషన్స్ మరియు జనరల్ కండిషన్లు ఈ ఆఫీసు మంచి స్థానికంగా వున్న సంస్థలైనచో 6—9—77 వరకు బయట సంస్థలు అయినచో 8-9-77 వరకు పొందవచ్చును అందుకుగాను స్వంత చిరునామా కలిగిన 3.10 పైసల విలువ కలిగిన స్టాంపులు అంటించిన కవరు కూడా పంపాలి

ఫర్ డైరెక్టర్.

798/Advt/77/20-8-77

భారత తంతి తపాలాశాఖ

ఆఫీసు ఆఫ్ ది జనరల్ మేనేజర్ టెలికమ్యూనికేషన్స్ హైదరాబాద్

జనరల్ మేనేజర్ టెలికమ్యూనికేషన్స్ ఆంధ్రా సర్కిల్, హైదరాబాద్ వారి కార్యాలయము నందు డైనోగ్రాఫర్ల ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగములు తాత్కాలికమైనవి అయితే కాళ్యతము కావచ్చు లేదా నిరవధికంగా కొనసాగబడవచ్చు. 18-12-77 తేదీన జరుగు కాంపిటేటివ్ పరీక్ష ద్వారా సెలెక్షన్ జరుగును

ఖాళీల సంఖ్య: అన్ రిజర్వుడ్-4, షెడ్యూల్డు కులము-3, షెడ్యూల్డు తెగ-1, ఎక్స్ సర్వీసుమెన్-1.

జీతపు స్కేలు : రు 330-10-380-EB-12-500-EB-15-560.

సర్వీసు అవకాశము : ఆంధ్రా సర్కిల్ ఎక్కడికైనా ట్రాన్స్‌ఫర్ చేయబడవచ్చు.

వయో పరిమితి : 1-7-1977 నాటికి 18 నుంచి 25 సంవత్సరాలు షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు తెగ అభ్యర్థులకు గరిష్ఠ వయో పరిమితిలో 5 సంవత్సరాలు సడలించబడును. ఎక్స్ సర్వీసుమెన్ మరియు ఇతర కేటగిరీల అభ్యర్థులకు గరిష్ఠ వయో పరిమితిలో ఎప్పటికప్పుడు ఇవ్వబడే సూచనల మేరకు సడలింపు లుండును

విద్యార్హతలు : 1 గుర్తించబడిన యూనివర్సిటీ లేదా బోర్డుచే నిర్వహించబడు మెట్రిక్యులేషన్ లేదా సమాన పరీక్ష పాస్.

2. టైపు రైటింగ్‌లో నిమిషమునకు 40 మాటల వేగము మరియు షార్టుహాండ్‌లో నిమిషమునకు 100 మాటలు/120 మాటల వేగము

పరీక్ష టైపు రైటింగులో నిమిషమునకు 40 మాటల వేగం: షార్టుహాండ్‌లో నిమిషమునకు 100/120 మాటల వేగములో జరుపబడును. పాసైనచో అభ్యర్థులకు ఒకటి/రెండు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు ఇవ్వబడును (షార్టుహాండ్‌లో నిమిషనకు 100 మాటల వేగముతో పాసైనవారికి ఒక అడ్వాన్సు ఇంక్రిమెంట్లు, నిమిషమునకు 120 మాటల వేగంతో పాసైన వారికి రెండు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు వుండును. అయితే అభ్యర్థి టైప్ రైటింగ్‌లో నిమిషమునకు 40 మాటల వేగంతో ప్యాసు కావాలి

ఎన్నిక : షెడ్యూల్డు కులము / షెడ్యూల్డు తెగ మరియు ఎక్స్‌సర్వీస్ మెన్ అభ్యర్థులకు రిజర్వు చేయబడిన ఖాళీలకు లోబడి పైన పేర్కొన్న టెస్టులో మెరిట్ పద్ధతిపై జరుగును.

నోట ఖాళీలు మార్పుకు లోబడివున్నవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవున్న ఏ ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలోనైనా దరఖాస్తు దారులు వారిపేర్లు రిజిస్టరు చేయించుకొని వుండాలి

దరఖాస్తు ఫారములు జనరల్ మేనేజర్, టెలికమ్యూనికేషన్స్, ఆంధ్రా సర్కిల్, హైదరాబాదు వారి కార్యాలయం నుండి పొందవచ్చును. దరఖాస్తు ఫారము ఖరీదు రు 1-00 (షెడ్యూల్డు కులము/ షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు రు 0-50 పైసలు మరియు ఎక్స్ సర్వీస్ మెన్‌కు ఉచితం) జనరల్ మేనేజర్, టెలికమ్యూనికేషన్స్, ఆంధ్రా సర్కిల్, హైదరాబాద్ వారికి హైదరాబాద్ జిపిఓలో చెల్లింపు అయ్యేలా కాసి చేయబడిన పోస్టల్ ఆర్డరు ద్వారా చెల్లించాలి మనీ ఆర్డర్సు/నగదు / పోస్టేజి స్టాంపులు అంగీకరించబడవు

దరఖాస్తులు పోస్టు ద్వారా పొందగోరు అభ్యర్థులు, స్వంత చిరునామా కలిగి, స్టాంపులు అంటించని 22.5 × 10 సెం మీ సైజుకలిగిన కవరు, అభ్యర్థన పత్రముతో పాటు జతపరచి పంపాలి. దరఖాస్తు ఫారములు జారీచేయబడు అఖరు తేది 20-9-77 అయివున్నది

పరీక్షఫీజు క్రింద రు 4/- (షెడ్యూల్డు కులము / షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు రు. 1/-)లకు జనరల్ మేనేజర్ ఆంధ్రా సర్కిల్, హైదరాబాద్-1 వారిపేర హైదరాబాద్ ఓపిజిలో చెల్లింపు అయ్యేలా తీసుకోబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డరుతోపాటు, పూర్తిచేసిన దరఖాస్తులు స్వంతచిరునామా కలిగిన (స్టాంపులు అంటించని) పైనతెల్పిన సైజులోగల కవరు (హాల్‌వర్కిట్ వంపేందుకు) 1-10-77 తేది నాటికగాని లేదా ఆలోపుగాగాని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజికి పంపాలి. అక్కడ నుంచి ఆఫీసుకు పంపబడును నేరుగా చేరిన దరఖాస్తులు పరిశీలింపబడవు అవి తిరస్కరింపబడును.

జనరల్ మేనేజరు

టెలికమ్యూనికేషన్సు

ఆంధ్రాసర్కిల్, హైదరాబాద్

(R&E/15.4/77 GMT)

Davp 711 (EN-30)/77

శ్రీ హనుమాన్ కో-ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, హనుమాన్ జంక్షన్

కృష్ణాజిల్లా—21105

చిట్ టెండరు నోటీసు

నెం. 5/77 తి. 24-8-1977

దిగువ పేర్కొనబడిన పనులు లంప్‌సమ్ కంట్రాక్టు పద్ధతిపై చేయుటకు క్లాసు I&II క్రింద రిజిస్టరు అయిన కంట్రాక్టర్ల నుండి సీలువేయబడిన టెండర్లు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హనుమాన్ కో-ఆపరేటివ్ షుగర్సు లిమిటెడ్, హనుమాన్ జంక్షన్, కృష్ణాజిల్లా, పిన్-521 105 వారిచే హనుమాన్ జంక్షన్ వద్దగల వారి కార్యాలయము వద్ద తి 5-10-1977 సా॥ గం 3-00 (ఐ ఎస్ టి.) ల వరకు తీసుకొనబడును. టెండర్లు తిరిగి అదే రోజు సా॥ గం 3-30 (ఐ. ఎస్. టి.)లకు తెరువబడును.

పెద్దళ్ళు కొరకు పెట్టుకొను దరఖాస్తులతో పాటు క్లాసు I మరియు క్లాసు II క్రింద రిజిస్టరు అయినట్లు ధృవపరచే పత్రములు కంట్రాక్టర్లు దాఖలు చేయాలి ఎర్నెస్టుమనీ డిపాజిట్ లేని టెండర్లు తిరస్కరించబడును.

క్ర సం	పని పేరు	టెండరు షెడ్యూలు ఖరీదు	ఎర్నెస్టు మనీ	పని విలువ	టెండరు తెరువు తేదీ	కంట్రాక్టు క్లాసు
1	2	3	4	5	6	7
1.	మెయిన్ ఫ్యాక్టరీ బిల్డింగ్‌లో మెషిన్ ఫౌండేషన్స్ నిర్మించుట	రు. 105/-	రు. 16-00 లక్షలు	రు. 40 000/-	తి 5-10-77 సా॥ గం 3-00	క్లాసు I
2.	మెయిన్ ఫ్యాక్టరీ ప్రాంతంలో స్ప్రే పాండ్ మరియు మంచి నీటి స్టోరేజి టాంక్ నిర్మించుట	రు 55/-	రు 9-00 లక్షలు	రు 22,500/-	తి 5-10-77 సా॥ గం 3-30	క్లాసు I& II

టెండరు డాక్యుమెంట్ల సరఫరా కొరకు దరఖాస్తులు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హనుమాన్ కో-ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్ హనుమాన్ జంక్షన్, కృష్ణాజిల్లా వారి చిరునామాకు తి. 20-9-1977 సా॥ గం॥ 5-00 ల నాటికి లేదా ఆలోపుగాని చేరునట్లు పంపాలి. దరఖాస్తుతో టెండరు షెడ్యూళ్ళ విలువ స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదుకు చెందిన ఏ శాఖలోనైనా చెల్లింపబడునట్లు ఎ. పి. స్టేట్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ లిమిటెడ్, బేగంపేట, హైదరాబాదు వారి పేరున తీసుకొనబడిన బ్యాంకు డ్రాఫ్టు జతచేసి పంపాలి. ఈ మొత్తం ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

టెండరు షెడ్యూళ్ళు తి. 29-9-1977 నుంచి 3-10-1977 వరకు పనిచేయు దినములందు సా॥ గం॥ 5-00 వరకు జారీ చేయబడును. టెండరు షెడ్యూళ్ళు పోస్టు ద్వారా పంపబడవు. అనర్హతగల టెండరుదార్లు టెండరు షెడ్యూళ్ళను శ్రీ హనుమాన్ కో-ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, హనుమాన్ జంక్షన్ వారి కార్యాలయము నుండి పొందవచ్చును. ఏ కారణము తెలుప

నెల్లూరు జిల్లాలో హరిజన సంక్షేమ కార్యక్రమాలు

—శాసనసభ కమిటీ సమీక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఆగస్టు 26— నెల్లూరు జిల్లాలో హరిజనుల స్థితిగతుల మెరుగుదలకై గైకొన్న వివిధ చర్యలను గురించి పెద్దూరు కులాల సంక్షేమానికి సంబంధించి, శాసనసభ్యుడు శ్రీ కె. లింగయ్య అధ్యక్షతనగల శాసనసభ్యుల బృందం మొన్న ఇక్కడ అధికారులు, అనధికారులతో చర్చలు జరిపింది.

హరిజనులకు కేటాయించిన భూముల సేద్యానికి సహకార వ్యవసాయ సంఘాల ఏర్పాటుతో సహా వారి ఆర్థిక సహాయానికై వివిధ కార్యక్రమాలను చేపట్టినందుకు జిల్లా అధికారులను కమిటీ ప్రశంసించింది.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఉద్యోగాలలో, విద్యాసంస్థల అడ్మిషన్లలో రిజర్వేషన్ అమలును కమిటీ సమీక్షించింది.

కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం సమితులలోని గుమ్మండిబ్బ, రామపురం, పార్లపల్లి, కొండూరుపాలెం కాలనీలను కమిటీ సందర్శించింది.

జిల్లా కలెక్టర్ శ్రీ సి. అర్జునరావు వారి వెంటవెళ్ళి హరిజనుల అభివృద్ధికి గైకొన్న వివిధ చర్యలను వివరించారు.

పార్లపల్లి గ్రామంలో జరిగిన సభలో 93 మంది గిరిజనులకు ఇళ్ళ స్థలాల పట్టాలను శాసనసభ్యుడు శ్రీ కొమ్మారెడ్డి ప్రదానం చేశారు. సభకు అధ్యక్షత వహించిన శాసనసభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ పెద్దూరు కులాలకు ఉపాధి కల్పనకై లఘు పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు జి. సూర్యనారాయణ, కె. రామయ్య, ఆరేటి కోటయ్య, వి. మునుస్వామప్ప, టి. జియ్యర్‌దాస్, శ్రీమతి పరోక్షి ఆనంద్‌బాయ్ పర్యటనలో పాల్గొన్నారు. జిల్లా అధికారులు వారివెంట వున్నారు.

గంటకు పంటకు అధిక దిగుబడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శృంగవరపుకోట, ఆగస్టు 26— విశాఖ జిల్లా శృంగవరపుకోట పంచాయితీ సమితికి చెందిన తామిగ్రామంలో శ్రీ కె.ఎస్.ఆర్. ఆంజనేయులు అనే రైతు పొలంలో "బి జె 104", "బి.హెచ్.పి. 12", "బి.హెచ్.పి. 16", రకాల హైబ్రిడ్ గంటెను నూతనంగా ప్రవేశపెట్టి, దానితోపాటు పిట్టగంటెను కూడా ఎడజల్లి వివిధ రకాల దిగుబడుల తారతమ్యాలను పరిశీలించారు.

సంకర జాతి గంటె రకాలు కనుకుల 45 మొదలు 48 సెంటిమీటర్ల పొడవు వరకు వున్నాయి. పంటకాలం 80 నుంచి 88 రోజులు.

వీటి దిగుబడి హెక్టారుకు 20 నుంచి 25 క్వింటాళ్ళ వరకు వచ్చినదని విజయనగరం వ్యవసాయ శాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ నిహెచ్. మూర్తి తారాయణ తెలియచేశారు.

వీటి కంకులమీద వున్న ముళ్ళవంటి రోమాలవల్ల పక్షులు, ఇతర క్రిమికీట కాటులద్వారా పంటకు ఎటువంటి నష్టం సంభవించే ప్రమాదం లేదు.

మిరపకాయ

వెండి—బంగారం ధరలు

బొంబాయి, ఆగస్టు 26—

బంగారం	614-00
వెండి	1188-00

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, ఆగస్టు 26—

నువ్వుల నూనె క్వింటాలు	825.00
ఆముదం పడిగా క్వింటాలు	150.00
కొబ్బరినూనె టిన్ను 16.065కిలోలు	188.00
వేరుశెనగ ఎండు రేటి	195.00
	215.00
	335.00

ధాన్యం—బియ్యం

విజయవాడ, ఆగస్టు 26—

అక్కుళ్ళు దాన్యం క్వింటాల్	96-00
మసూరి "	118-00
మసూరి బియ్యం	195-00
అక్కుళ్ళు "	162-00

అపరాలు

విజయవాడ, అగస్టు 26—

కందులు క్వింటాల్	281-00
మినుములు	295-00
పెసలు	175-00
శెనగలు	200-00

వేరుశెనగనూనె

విజయవాడ, అగస్టు 26—

విజయవాడ	997-00
నంద్యాల	980-00
తెనాలి	980-00
ఆముదాలవలస	920-00

బెల్లం

పిఠాపురం	1వ రకం	150-00
	2వ రకం	130-00
	3వ రకం	100-00

మిర్చి

గుంటూరు	ఒకటవ రకం	700-00
	రెండవ రకం	600-00
విజయవాడ	ఒకటవ రకం	650-00
	రెండవ రకం	600-00

కొబ్బరికాయలు

	కొత్తవి	పాతవి
విజయవాడ	800-00	900-00
పాలకొల్లు	750-00	850-00
రాజమండ్రి	725-00	825-00

ధనియాలు

గుంటూరు	600-00
విజయవాడ	645-00

వెండి, బంగారం ధరలు

